అమృతాంజనము
నొప్పులకు దివ్యౌషధము

NEWS PAPER READING FILE COPY

ఆంధ్రపత్రిక

301106

మీరు ఈ వారం "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" చదవండి! ఆనందమిచ్చే వివిధ క్రొత్త శీర్షికలతో 68 పేజీలు.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 174 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 25-9-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

జీవితభీమా అధికారులు దోషులని వివియన్‌బోస్ తీర్పు

చైనా ప్రాతినిధ్యంపై చర్చకు సమితి నిరాకృతి

భారత ప్రతిపాదనను త్రోసిపుచ్చాలనే సూచనకు ఆమోదం

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), సెప్టెంబరు 23 :— చైనా ప్రాతినిధ్యం సమస్యను కూలంకషంగా చర్చించాలంటూ భారతదేశం చేసిన ప్రతిపాదనను త్రోసిపుచ్చడానికి పారత్యసంఘం జరిపిన నిర్ణయాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశం నేడు ఆమోదించినది.

ఈ సందర్భంలో పారత్య సంఘం ఆమోదించిన తీర్మానంలో భారత ప్రతిపాదనను త్రోసిపుచ్చాలనే సూచన ఉన్నది. భారత ప్రతిపాదనను ఆమోదించాలంటూ ఏడు దేశాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన సవరణను సర్వసభ్య సమావేశం నిరాకరించింది. సవరణకు అనుకూలంగా 29 దేశాలు, ప్రతికూలంగా 40 దేశాలు ఓటు చేసినవి. 12 దేశాలు తటస్థంగా ఉన్నవి.

త్యోమింటాంగు చైనా ప్రతినిధులను సమితినుంచి తొలగించి కమ్యూనిస్టు చైనా ప్రతినిధులకు స్థానం కల్పించే ప్రతిపాదనను ఇప్పుడు పాగు తున్న సమితి 18 వ సర్వసభ్య సమావేశంలో తిరిగి చర్చించరాదని కూడా పారత్య సంఘం తీర్మానంలో ఉన్నది. ఆమోదించిన తీర్మానంలోని తీర్మానాలు ఏడు దేశాలు సంయుక్తంగా ప్రవేశపెట్టినవి. దానిని కూడా సర్వసభ్య సమావేశం నిరాకరించింది. ఈ సవరణకు అనుకూలంగా 29 దేశాలు, ప్రతికూలంగా 41 దేశాలు ఓటు చేసినవి. 11 దేశాలు తటస్థంగా ఉన్నవి.

తరువాత పారత్య సంఘం తీర్మానం లోని రెండు భాగాలపై ఓటింగు జరిగినది. భారత ప్రతిపాదనను త్రోసిపుచ్చాలనే సూచనకు అనుకూలంగా 40 దేశాలు, ప్రతికూలంగా 25 దేశాలు ఓటు చేసినవి. 18 దేశాలు తాటస్థ్యం కలిగి ఉన్నవి. తిరిగి చర్చించరాదనే రెండవ సూచనకు అనుకూలంగా 41 దేశాలు, ప్రతికూలంగా 39 దేశాలు ఓటు చేసినవి. 11 దేశాలు తటస్థంగా ఉన్నవి.

తటస్థంగా ఉన్న దేశాల సంఖ్య విషయంలో కొంత పొరపాటు జరిగినది. కాని అధ్యక్షుడు ప్రకటించిన నిజాలు పైవిధంగా ఉన్నవి.

మొత్తమ్మీద పారత్య సంఘం తీర్మానానికి అనుకూలంగా 44 దేశాలు, ప్రతికూలంగా 38 దేశాలు ఓటు చేసినవి. తొమ్మిది దేశాలు తటస్థంగా ఉన్నవి.

తీర్మానం భాగాలపై ఓటింగుకు ముందు సభ్యదేశాల పట్టికలో మొదట చైనా పేరు చేర్చడం జరిగినదని అధ్యక్షుడు లెబనాన్ ప్రతినిధి అయిన జాకర్ ఛార్లెస్ మాలిక్ ప్రకటించి పట్టుపట్టు ప్రతినిధులు వచ్చారు.

భారత ప్రతిపాదనకు పలువురి సమర్థన

నేటి ఉదయం పారత్య సంఘ తీర్మానంపై సర్వసభ్య సమావేశంలో చర్చ తిరిగి ప్రారంభమైనది. చర్చలో పాల్గొన్న 12 దేశాల ప్రతినిధులలో న్యూజీలాండు ప్రతినిధిమాత్రమే భారత ప్రతిపాదనను బలపరచలేదు.

భారత ప్రతిపాదనను ప్రతిఘటించిన దేశాలసంఖ్య క్రిందటి ఏడాదికన్న తగ్గినది. క్రిందటి ఏడాది 48 దేశాలు ప్రతికూలంగా ఓటు చేసినవి.

ఈ ఏడాది చర్చలో లాటిన్ అమెరికా దేశాలు పాల్గొనకపోవడం మరొక విశేషం.

నేపాల్ సూచన

నేటి సమావేశంలో మొదట నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ పి. పి. పాలూడారు. ఆయన ఇలా చెప్పారు. "చైనా ప్రాతినిధ్యం సమస్యను నేటి వరకు ఎవరూ త్రోసిపుచ్చలేదు. చర్చ జాయిదా వేయడం మాత్రమే జరిగినది. దీనిని చర్చించితే దూరప్రాచ్యంలో శాంతి సమస్యకు తప్పకుండా. చైనాను కాదంటే శాంతి భద్రతలకు భంగం కలుగుతుంది. అందుచేతనిదివరకు చర్చించదలచిన సమయం ఇది. దూరప్రాచ్యం విషయంలో పోరాటాలు చెలరేగితే ప్రపంచంలో యుద్ధజ్వాలలు వ్యాపించగలవు. ప్రపంచాన్ని యుద్ధంలో దింపే బాధ్యతను ఎంత బలిష్ఠులైనా తీసుకోవడానికి సిద్ధపడినా సిద్ధపడుతున్నారు." శ్రీ పాలూడారులకు ప్రతినిధులు వచ్చారు.

సింహళ ప్రతినిధి సర్ కొనరాడియా ఇలా చెప్పారు: "చైనాకు స్థానం ఉండాలా కూడదా అన్నది చేటి సమస్య కాదు. ప్రపంచ శాంతికి సంబంధించిన ఇంతటి ప్రధానమైన సమస్య చర్చించే హక్కు సమితికి ఉండాలా కూడదా అన్నదే ప్రశ్న. పశ్చిమదేశాల హక్కుల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండడానికి అవకాశం లేదు. చైనా ప్రాతినిధ్యానికి, నిరాయుధీకరణానికి కూడా సంబంధం ఉన్నది. ఏప్రిల్ 2 చైనాకు సమితిలో స్థానం లేకపోతే నిరాయుధీకరణ సమస్య పరిష్కృతం కాదు."

చైనా ప్రాతినిధ్యం సమస్య ప్రపంచ శాంతి భద్రతల దృష్ట్యా అత్యవసర ప్రధాన మైనదని, చర్చించాలని బ్రెజిల్, యుగోస్లావియా, చిలీ, రష్యా, పోలాండ్, కంబోడియా, నార్వే, లక్సెంబర్గ్, ఇరాక్,

(2 వ పేజీ చూడుడు)

జపాన్ వ్యవసాయ పద్ధతుల పరిశీలన

పర్యటన ఉద్దేశంపై రాష్ట్రపతి ప్రకటన

టోక్యో, సెప్టెంబరు 23 : జపాన్‌లోని వ్యవసాయపద్ధతులను, సౌకర్యాలను పరిశీలించడం తమ పర్యటన ప్రధాన ఉద్దేశాలని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చెప్పినట్లు ఇక్కడి పత్రిక 'అసాహిషింబున్' ప్రచురించింది.

ఈ పత్రిక విలేఖరితో న్యూఢిల్లీలో జరిపినగోష్ఠిలో రాష్ట్రపతిపై విషయం తెలిపారు.

జపాన్ యువరాజు అకిహిటోను భారతదేశానికి ఆహ్వానించ నున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.

టోక్యో, యోకహామ ప్రాంతంలోను, పశ్చిమజపాన్‌లోని బసకాబా లోని భారీ, లఘుపరిశ్రమలను చూస్తానని, హిందూమతం, జపాన్ బౌద్ధశాఖల్యా సహకారాన్ని గురించి జపాన్ బౌద్ధమత శాయకులతో సంప్రదిస్తానని అన్నారు.

కాల్వనీటి వివాదం

వచ్చేనెల ఢిల్లీలో చర్చలు

మాంట్రియల్, సెప్టెంబరు 23:— వచ్చేనెల ఆరవ తేదీనుండి పదవ తేదీ వరకూ ఢిల్లీలో ప్రపంచబ్యాంకు వారిక్షేత్ర సమావేశం జరుగుతుంది. ఈ సమయంలో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడి ఆధ్వర్యంలో భారత, పాకిస్థాన్ ప్రతినిధుల మధ్య కాల్వనీటి విషయంపై సంప్రదింపులు జరుగుతాయని పాకిస్థాన్ ఆర్థికమంత్రి శ్రీ అంజాద్ అలీ తెలిపారు.

'ముంద్రా' వాటాల బేరంపై విచారణ ఫలితం

కేంద్ర మంత్రిమండలి సమావేశంలో తుదినిర్ణయం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 : ముంద్రా సంస్థలలో జీవిత భీమాసంస్థ పెట్టుబడికి బాధ్యులు శ్రీ హెచ్. యం. పటేల్, శ్రీ జి. ఆర్. కామత్, శ్రీ వైద్యనాథన్ లేనని వివియన్‌బోస్ సంఘం ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. ఈ ఉద్యోగులపై తీసికోవలసిన చర్యనుగురించి శ్రీయుతులు నెహ్రూ, మొరార్జీ దేశాయ్ రాజధానికి తిరిగి వచ్చాక భారతప్రభుత్వం పరిశీలిస్తుంది. ప్రభుత్వం నిర్ణయం తీసికోనేముందు ఈ నివేదికపై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభిప్రాయాన్ని సేకరిస్తారు.

ముంద్రా వాటాల కొనుగోలులో ఎల్. సి. యస్. ఉద్యోగులకు సంబంధించి శ్రీ జి. ఆర్. కామత్ ను విచారణ సంఘం తేలికగా వదలి వేసిందనీ, ప్రధాన బాధ్యత శ్రీ పటేల్ దేనని ఈ సంఘం తీర్పు ఇచ్చిందనీ నిశ్చయంగా తెలిసింది.

ముంద్రా వాటాల బేరానికి సంబంధించి ఆరోపణలు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్, జీవితబీమా సంస్థ జనరల్ అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. కామత్, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వైద్యనాథన్‌లపై చేసిన ఆరోపణల తమ విచారణలో ఋజువయినట్లు వివియన్‌బోస్ సంఘం తెలిపింది.

ప్రభుత్వం నిర్ణయం తీసికొన్నతరువాతనే ఈ నివేదికను ప్రచురిస్తారని తెలుస్తోంది. ఈ బేరానికి సంబంధించి ఈ ముగ్గురు ఉద్యోగులపైనా విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. వి. యన్. బోస్ అధ్యక్షుడుగా, మాజీప్రధాన ఎన్నికలకమిషనర్ శ్రీ సుకుమార్ సేన్, ఒడిషా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. పత్యబాధన్ సభ్యులుగా భారత ప్రభుత్వం సంఘాన్ని నియమించింది. వీరు గతవారంలో విచారణ ప్రారంభించారు. తమ నివేదికను క్రిందటివారం ప్రభుత్వానికి అందజేశారు.

ఈ ఉద్యోగులపై ఆరోపణలు రుజువైతే, తీసికొనవలసిన చర్యను గురించి సభాస్పష్టంచేసే అధికారం ఈ సంఘానికి లేదు. అందువల్ల ఈ నివేదిక ఆధారంగా, ఉద్యోగులపై తీసికోదగు చర్యను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.

శ్రీ పటేల్ ఉద్యోగవిరమణకు సిద్ధంగా ఉన్నారు. అయితే ఈయన రాజీనామా ఇవ్వడానికి అంగీకరించే విషయం ప్రభుత్వం నిర్ణయించవలసి ఉంది. భూటాన్‌నుండి శ్రీ నెహ్రూ, అమెరికానుండి శ్రీ మొరార్జీ తిరిగి వచ్చాక, కేంద్రప్రభుత్వం ఈ నివేదికను పరిశీలిస్తుంది.

కాళహస్తికి పురపాలక సంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 24 : కాళహస్తి, పాపనాయుడుపేట, కాలాడీపంతులు అగ్రహారం, అరదాలపుట్ట, పుత్తూరు పంచాయతీల మధ్యవున్న ప్రాంతమును అక్టోబరు 1 నుండి పురపాలక సంఘంగా ఏర్పాటు చేయదలచినట్లు ప్రభుత్వం ప్రకటించారు. కాళహస్తి పురపాలక సంఘంతో ఇరవై మంది సభ్యులు

'కంబేలో నూనె సంపద విస్తారంగానే ఉండవచ్చు'

ఇంకా పరిశోధిస్తేనేగాని సరిగ్గా చెప్పలేమని మాలవ్యా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: "కాంబే ప్రాంతంలో నూనె గని బయటపడటం, విశేష ప్రాముఖ్యంగల సంఘటనే. కాని వ్యాపారానికి సరిపోయేటంత నూనె అక్కడ దొరుకుతుందనిగాని, లేదా కాంబే ప్రాంతం అబడాన్ కువైత్ నూనె గనులతో సరితూగుతుందనిగాని ఇప్పుడప్పుడే చెప్పడం కష్టం" అని గనులశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవ్యా ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

"మొత్తంమీద కాంబే పరిసరాలు ఆశాజనకంగా వుండి; అక్కడ విస్తారంగా నూనె లభించే సూచనలు కన్పిస్తున్నాయి," అని శ్రీ మాలవ్యా హామీ ఇచ్చారు.

పరిమాణ ఆర్థిక సంవత్సరములో మరో రు 748 లక్షలు మంజూరుకోసం లోక్‌సభలో ప్రతిపాదితమైన బడ్జెట్ అనుబంధపు పద్దులపై సూట్లాడుతూ శ్రీ మాలవ్యా ఈ విషయాలు తెలియజేశారు.

ఈ రు 748 లక్షలలోనూ రు 490 లక్షలు ఈయనశాఖకు కేటాయించిన వి. ఈ పద్దులపై చర్చ పూర్తికాలేదు. రేపు కూడా సాగుతుంది.

"వ్యాపారావసరాలకు సరిపోయేటంత నూనె ఒక చోటనో లభించదు; ఇటువంటి చోటి ప్రపంచంలో యింతవరకు ఎక్కడా లేదు. వ్యాపారము సాగించడానికి తగినంతగా నూనె దొరికేదీ లేనిదీ తెలుసుకోవాలంటే, కాంబే ప్రాంతంలో ఇంకా చాలా పనులు త్రవ్వాలి. ఇందుకు కొంతకాలం పడుతుంది" అని ఆయన అన్నారు.

మరో రెండు నూనె పరిశుద్ధి కర్మాగారాలు

ఈశాన్య భారతదేశములో రెండు నూనె పరిశుద్ధి కర్మాగారాలను నెలకొల్పడానికి, రష్యా, రుమేనియాలు సహాయపడతాయేమో తెలుసుకోవాలని శ్రీ మాలవ్యా రెండు లేఖలలో, ఆ దేశాలకు వెడుతున్నారు. ఈశాన్య భారతంలో నెలకొల్పే నూనె పరిశుద్ధి కర్మాగారాలు రెండూ పూర్తిగా ప్రభుత్వానికి చెందినవిగానే వుంటాయని శ్రీ మాలవ్యా చెప్పారు.

(అస్సాంలో గౌహతీ వద్ద చిన్న నూనె పరిశుద్ధి కర్మాగారం మొకటి నెలకొల్పడంలో సహాయపడటానికి రుమేనియా ఇదివరకే అంగీకరించింది. ఇందుకు సంబంధించి రుమేనియా ప్రభుత్వంతో కుదుర్చుకొనే ఒడంబడికపై శ్రీ మాలవ్యా సంతకం చేస్తారు. ఉత్తర బీహార్‌లో బరౌనివద్ద నూనె పరిశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయడంలో రష్యా ఎంతవరకుతోడ్పడేదీ, శ్రీ మాలవ్యా మాస్కో వెళ్లినప్పుడు బోనియట్ ప్రభుత్వంతో చర్చించి తెలుసుకొంటారు నూనెగనుల పరిశోధనకు, ఇంకా కొన్ని డ్రిల్లులను సప్లయిచేసే విషయం కూడా ఆయన బోనియట్ ప్రభుత్వముతో మాటాడి వస్తారు.)

నూనె ఎక్కువగా దొరికక కొలది భారతదేశపు ఆర్థిక స్వరూపం పూర్తిగా మారిపోతుందని శ్రీ మాలవ్యా అన్నారు.

పెట్రోలియం సలహా సంఘం

పెట్రోలియం వినియోగదారుల ప్రయోజనకరం, ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడమైనదని, ఇది త్వరలోనే సమావేశ మవుతుందని చెప్పారు. "ఇది అనధికారులతో ఏర్పాటైన సంఘం. నూనెవినియోగం, పంపిణీ సమస్యను పరిశీలిస్తుంది. నూనె పరిశ్రమకు సంబంధించిన వివిధ విష

(2 వ పేజీ చూడుడు)

ప్రణాళిక ప్రధాన కార్యక్రమం

శ్రీమతి దుర్గాబాయ్ అభిప్రాయం

ఇందోర్, సెప్టెంబరు 23 : దేశాభివృద్ధికి తలపెట్టిన అన్ని పనులలో అత్యధిక ఉత్పాదకశక్తి కలది విద్యఅనీ, అందుచేత ప్రణాళిక ప్రధాన కార్యక్రమంలో విద్యను పుంచితీరాలనీ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ అన్నారు.

శ్రీమతి దేశముఖ్ నిన్న నిక్కడ సమాజ సంక్షేమ కార్యకర్తలు, విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఒక సమావేశంలో ఉపన్యసించారు. ఆమె ఇలా అన్నారు: "మామూలుగా ఉత్పాదకశక్తిగలవిగా పేర్కొనబడే ఎరువుల కర్మాగారాలు, ఉక్కు కర్మాగారాలు నిర్వహించేందుకు కూడా విద్యా యోగ్యతలుగలవారు కావాలి. కనుక నే విద్య ప్రణాళిక ప్రధాన కార్యక్రమంలో వుండితీరాలని అనటం. ప్రణాళిక రచనా సమితి, భారతప్రభుత్వం తమ విషయం గుర్తించాలని కోరుతున్నాను. స్త్రీల విద్యాభివృద్ధి సంతృప్తికరంగా లేదు. రచనాసమితి తొలుతగా అంగుల సంఘం పది సంవత్సరాలు తీయాలనుకొనింది, కాని బాటిలో ఒక్క పేజీలో కూడా వివిధ కార్యక్రమాలకు కావలసిన స్త్రీల సంఖ్య ఎంతో పేర్కొనలేదు. నేను అడిగినప్పుడు తెలిసినే చట్టం ముందు స్త్రీపురుషు లిద్దరూ సమానులే అన్నారు. అట్లే భూమిపై స్త్రీలకు సమానమైన హక్కులు కలవు. అట్లాంటప్పుడు ప్రణాళికలలో స్త్రీలకు విద్యనిచ్చి, తమ శక్తుల నియోగించుకోవడానికి ఈ మధ్య పథకాలు ఉపయోగపడేలాగున కృషి చేస్తాయి. ఇందులో భూటాన్ యువకులు కొందరు, మాకోసంలో దుదుపుకుంటున్నారు. తిరిగి రాగానే వారు మీ ప్రజలకు బాగా సేవ చేయగలుగుతారు."

భూటాన్‌లో హిందీ వ్యాపకం

"మహారాజా భూటాన్ పాఠశాలలలో హిందీ బోధించే ఏర్పాటుచేసినట్లు విన్నాను. చాలా సంతోషం. ఇలా హిందీ నేర్పడంవల్ల భారతభూటాన్ స్నేహసంబంధాలు వృద్ధి అవుతాయి. ఉభయ దేశాలకు లాభం ఉంటుంది గాబట్టి, ఇక్కడ హిందీ అభ్యాసం బాగా వ్యాప్తికాగలదని ఆశిస్తున్నాను.

ఇంత రమణీయమైన ఈ దేశం చూడటానికి పని తీరిక లేనందువల్ల ఇదివరకే రాలేకపోయానని, భూటాన్‌లో తిరిగి మ్మ ప్రాంతాలు సందర్శించడానికి ఇంకోసారి రాగలనని అనుకొంటున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

"భారత భూటాన్ దేశాలు రెండూ, సోదరులలాంటివి. భారతదేశం అగ్రజుడు, భూటాన్ కనిష్ఠ సోదరుడు అవచ్చు. సోదరులు అన్యోన్యంగా జీవించాలి" అన్నారు.

చిరకాలంనాటి, బుద్ధుని పంచశీలం, ఈ ప్రాంతంలో ఎలా వ్యాపించిందీ ఎవరినుంచి, "యుద్ధప్రసక్తితో నిండిన ఈ ప్రపంచంలో, ప్రజలు ఈ పంచశీలమేమిటో తెలుసుకోవడం మంచిది" అని

(2 వ పేజీ చూడుడు)

భూటాన్ స్వాతంత్ర్యానికి ఎటువంటి హాని రాదు

భారత ప్రధాని అభయం: మైత్రితో వర్ధిల్లాలని నెహ్రూ ఆకాంక్ష

పారో, సెప్టెంబరు 23 : "భూటాన్ స్వతంత్రంగా ఉంటూ తన ఇష్టంవచ్చినరీతిగా అభివృద్ధికావాలని భారతదేశం ఆశాంతు; మీ దేశానికి సంబంధించినంతమటుకు భారతదేశానికున్న కోర్కెల్లా ఇదే" అని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ హామీ ఇచ్చారు.

భారత భూటాన్‌లు, ఇరుగు పొరుగు మిత్రులవలె, ఒకర్లకొకర్లు సహాయం చేసుకుంటూ వర్ధిల్లాలని, బయటివాళ్లెవర్లయినా వచ్చిన హానిజేయడానికి వీల్లేకుండా ఈ రెండు దేశాల స్వాతంత్ర్యం సురక్షితంగా ఉండాలని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇవాళ ఇక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ "భారతదేశం చాలా పెద్దది. కేవలం పైనదిగాబట్టి, చిన్న దేశమైన భూటాన్‌ను వత్తిడి పెడుతుందేమోనని కొందరు అనుకోవచ్చు. అందుకే మేనివిషయం స్పష్టంగా చెప్పదలచాను. మీ దేశం స్వతంత్రంగా ఉండాలని, మీరు ఇష్టప్రకారం జీవించాలని, మీకు వచ్చిన అభివృద్ధిపథాన మీరు అవలంబించాలనిమాత్రమే నేను కోరుకున్నాం. అట్లాఉంటూనే మనం ఉభయులమూ పరస్పర సహకారంతో జీవించాలి. మనం పేరేక మీకూలయి పటుంబంలోవారం. అందుచేత ఇరుగు పొరుగు స్నేహితులవలె ఆరోగ్యకరం పరోపకారం చేసుకుంటూ జీవించాలి. బయటివాళ్లెవరేనా వచ్చి హానిచేయడానికి వీల్లేకుండా, భారత భూటాన్‌ల స్వాతంత్ర్యాన్ని సురక్షితం చేసుకోవాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పారోనగరంలోని స్త్రీలు, పురుషులు, పిల్లలు సుమారు 5 వేలమంది ఈ సభకు వచ్చారు. శ్రీ నెహ్రూ ఉపన్యసిస్తుండగా, ముఖ్యంగా, భారత భూటాన్‌లు సమానస్థాయాలలో స్నేహితులవలె మెలగాలని ఆయన చెబుతుంటే ఇప్పుడు పదేపదే హర్షధ్వానాలు చేశారు.

సభ ఆరంభంలో కొలది నిముషాలు శ్రీ నెహ్రూ హిందీ ప్రసంగాన్ని దుబాసీ అధికారి ఒకరు భూటాన్ భాషలోకి తిర్జుమాచేసి చెప్పారు. అనంతరం భూటాన్ మహారాజాయే స్వయముగా, శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని అనువదించి చెప్పడానికి పూనుకొన్నారు. భూటాన్ మహారాణి, భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీ గొర్బీ, పారో, డజంగ్ లామాలు, శ్రీమతి ఇందిరాగాంధి, సిక్కిం ప్రధాన మంత్రి, భారతీయ అధికారులు శ్రీ ఎ. బి. పంత్, ఎం. కె. వస్తుంజీ ప్రభృతులుకూడా ఈ సభకు వచ్చారు.

సభ ఆరంభంలో భూటాన్ మహారాజా, శ్రీ నెహ్రూకు స్వాగతమిస్తూ "యుద్ధనిజగీసతో కొట్టుకొనే కక్షితంత్రిమైనరాజ్యాలమధ్య, అహరహము కృషిచేస్తున్న శాంతి సంధాత" అని కొనియాడారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇలాఅన్నారు: "ప్రపంచం శరవేగంతో మారిపోతున్నది. ఇరవులలో సంబంధం లేకుండా భూటాన్ ఒంటరిగాఉండే వీలులేదు. అయితే భూటాన్‌లో ఏమార్పువచ్చినా, అది స్వతంత్రంగా తెచ్చిపెట్టుకోవలసినదేగాని, ఇతర దేశాలవత్తిడి ఏమీ ఉండదు.

నవీనమైన యంత్రాలు, ఫ్యాక్టరీలు, కొత్తరకం విద్యుత్తు వీటివలంగా నేటి ప్రపంచంలో ప్రజలజీవితాలు మారిపోతున్నాయి. భారతదేశంకూడా, తన ప్రజల నియోగిస్తుంది. ఈ మధ్య పారిశ్రామిక ఉపయోగకరమైనవి కొన్ని చేస్తుంది. ఇందులో భూటాన్ యువకులు కొందరు, మాకోసంలో దుదుపుకుంటున్నారు. తిరిగి రాగానే వారు మీ ప్రజలకు బాగా సేవ చేయగలుగుతారు."

చాంగ్‌కైషేక్‌తో అమెరికా సేనల మంతనాలు

కోమింటాంగ్ బలాలకు నూత్న అస్త్రాలలో అమెరికా శిక్షణ

తైపే, సెప్టెంబరు 23: అమెరికా వారి పసిఫిక్ ప్రాంతం బలాల అధిపతి అడ్మిరల్ హారీఫీల్డ్ నేడు కోమింటాంగ్ అధ్యక్షుడు శ్రీ చాంగ్‌కైషేక్‌ను కలుసుకుని, "అమెరికా-చైనా" సంబంధాల పెంపుదలనుగూర్చి, చర్చించినట్లు కోమింటాంగ్ వర్గాలవారు ప్రకటించారు.

ఈ సందర్భంలో అడ్మిరల్ ఫ్లీట్, శ్రీ చాంగ్‌కైషేక్‌లు, క్వెమాయ్ దీవులను, పెంగ్‌హు దీవులను, అధునాతనమైన అమెరికా ఆయుధాల వాడకంలో చైనావారికి శిక్షణ ఇవ్వడాన్ని గూర్చి, చర్చించినట్లు కోమింటాంగ్ ప్రభుత్వాధికారులు తెలియజేస్తున్నారు.

కోమింటాంగ్ సేనలకు అమెరికా శిక్షణ

వీరు పాగించిన ఈ సమాలోచనలలో అమెరికా రాయబారి శ్రీ ఎడ్విన్ రెట్, డ్రాం రెట్, అమెరికా పసిఫిక్ విమాన బలాధిపతి జనరల్ లారెన్స్ కూల్టర్, అమెరికా-తైవాన్ రక్షణాధిపతి వైస్ అడ్మిరల్ రోలండ్ స్మార్ట్, అమెరికా ఏడవ నౌకాబలం తొలుకు ఫారోజా గస్తీనౌకల అధిపతి రియర్ అడ్మిరల్ బ్లాక్ బర్న్, కోమింటాంగ్ సేనల ప్రధానాధికారి జనరల్ జాంగ్ షూ-మింగ్ లుగూడా పాల్గొన్నారు.

ఫారోజా సమీప సముద్రాలలో గాలులు బాగా లేనందున ఇంకొన్ని రోజులదాకా, వీరంతా కలిసికూడా క్వెమాయ్ దిగ్బంధాన్ని ఏమి చెయ్యడానికి వీలు లేని స్థితి ఏర్పడింది. ఈ క్వెమాయ్ లో 100,000 కోమింటాంగ్ సైన్యంవుంది. వీరు ఇంతకాలం చైనా ప్రధాన భూభాగంమీద కాల్పులు జరిపినూనే వున్నారు. ఇప్పుడు మంగుసుండు అయిపోతోంది. అందువల్ల వీరి కాల్పులు తగ్గిపోతున్నాయి. జరిగిన రెండుసూడు రోజులలోను అమెరికావారు క్వెమాయిలోని భారీ లక్ష్యములను చేర్చినట్లు తెలుస్తోంది.

చాంగ్‌చెంగ్ హెచ్చరిక

ఇవ్వాళ్లి ఉదయం 6 గంటలు మొదలు మధ్యాహ్నం 1 గంటదాకా చైనా శతఘ్నులు ఈ క్వెమాయ్ ద్వీపసమూహంపైన 2668 గుళ్ళను ప్రయోగించాయి. ఈ గుళ్ళ బాధను ఎదుర్కొంటున్న చైనీయులకు 2 వారాల అదనపు జీతాన్ని చాంగ్‌కైషేక్ వారితో మీకం ఇచ్చారు.

అమెరికా గనుక, దురాక్రమణకు దిగితే, 60 కోట్ల చైనా ప్రజలంతా మై అమెరికాకు వ్యతిరేకంగా పోరాడుతారని చైనా పార్లమెంటు పాయింటు సంఘం ఉపాధ్యా

2 వ పుట చూడుడు)

ఎగువ శీలేరు ప్రాజెక్టు వివరాల దర్యాప్తుకు రు 50 లక్షలు

రెండవ ప్రణాళికలో కేటాయింపు

హైదరాబాదు, సెప్టెంబరు 24 : శీలేరు జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు వివరాల దర్యాప్తుకు రెండవ పంచవర్ష ప్రణాళికలో రు 50 లక్షలు కేటాయించారు. ఈ పథకం తుది నిర్ణయాలు జరిగినవి. ఈ ప్రణాళిక కాలంలోనే అమలు జరపాలని నిర్ణయించి ఈయేడు రు 15 లక్షలు కేటాయించారు.

ప్రణాళికల నిర్వాహక సంఘం ఆమోదం రాగానే ఈ ప్రాజెక్టు పని ప్రారంభమవుతుంది. శీలేరు ఎగువన మొదటిదశలో ఒక్కొక్కటి 60 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి నిచ్చే రు చేసే 2 యంత్రాలను నెలకొల్పుతారు. ఈ పథకాన్ని త్వరగా ఆమోదించదలచినదనిగా ప్రణాళికల నిర్వాహక సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది.

దిగువ శీలేరు, సాగార్జునసాగరం జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాల దర్యాప్తునకు 1958-59 ప్రణాళిక పథకాలలో రూ 3 లక్షలు కేటాయించారు.

నందికొండ ప్రాజెక్టు ప్రాంతంలో పండించదగు రకాల పరిశోధనలు పునర్వ్యవస్థీకరణ పనికి ప్రభుత్వం రూ 1 లక్ష కేటాయించింది.

ఈ మహదవకాశం జారవిడవకండి!!

ఆంధ్ర దినపత్రికలో మహాభారతం అంతా వ్యావహారికభాషలో ప్రచురిస్తున్నాము. అప్పుడే రెండుతడవలు ప్రకటించాము.

సకాలంలో మీ కాపీకోసం చందాదారులుగా చేరండి!!

గంటల పంచాంగం

నిలంబనామ సం॥ భాద్రపద మాసం॥ త్రియోదశి 1958వ సం॥ సెప్టెంబరు 25 గురువారం
సూ॥ త్రయోదశి 28-2 ధని 6-58 వర్జ్యం 14-50 ల 16-35 కు.
సూ॥ చతుర్దశి సెప్టెంబరు 26 శుక్రవారం సూ॥ చతుర్దశి 24-58 శత 9-18 వర్జ్యం 16-18 ల 18-4 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయని యొనరించిన
పరపర యుక్రియను తన మనంబున కగు దా
కొంటను పని పీడుకునికి
పరాయణము పరమదర్మపథములు తెల్లన్
(మహాభారతము

నిలంబనామసం॥ భాద్రపదమాసం॥ త్రియోదశి
గురువారం

లెబనాన్ అధ్యక్షుని బాధ్యతలు

జనరల్ షాబ్ చీహాబ్ లెబనాన్ అధ్యక్షపదవిని స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు శ్రీ చామూన్ వర్గంవారు ఈ మార్పును నివారించడానికి శాయశక్తులా కృషిచేస్తూనే వున్నారు. మాజీ ప్రధాన మంత్రి దేశం వదలి వెళ్లిపోతూ లెబనాన్‌లో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడేవరకూ తిరిగి రాదలచలేదని ప్రకటించారు. మాజీఅధ్యక్షుడు శ్రీ చామూన్, వారి అనుయాయులు మార్గాంతరం లేక అధికారంనుంచి తప్పుకున్నట్లు కన్పిస్తుంది. భవిష్యత్తులో మళ్లీ తమకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడగలవని మాజీ అధ్యక్షుడు, మాజీ ప్రధానమంత్రి ఆశించడంవల్ల లెబనాన్ సమస్య పూర్తిగా పరిష్కారం కాలే[illegible]

అమెరికా సేనల ఉపసంహరణ ప్రారంభమైనదేగాని పూర్తిగాలేదు. నూతన అధ్యక్షుడు శ్రీ చీహాబ్ విదేశీసేనల సత్వర ఉపసంహరణకు కృషి చేయనున్నట్లు తిరిగి స్పష్టంచేశారు. ఇతర అరబ్ రాజ్యాలన్నింటితో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొని, సభ్యతను పెంపొందించుకొనడానికి కృషి చేయదలచినట్లు శ్రీ చీహాబ్ పార్లమెంటులో ప్రకటించారు. ప్రపంచ రాజ్యాలన్నింటితో సమాన స్థాయిలో సహకరించడమే లెబనాన్ ప్రభుత్వ విధానమని, లెబనాన్ అనుసరింపనున్న విధానానికి ఐక్యరాజ్య సమితి ప్రణాళిక, అరబ్ లీగ్ ఒడంబడిక మూల స్థంభాలని నూతన అధ్యక్షుడు వివరించారు.

లెబనాన్ నూతన మంత్రివర్గం ఇంకా ఏర్పడలేదు. అధ్యక్షుడు పార్లమెంటులో విశదపరచినవిధానాన్ని దేశంలో వివిధ రాజకీయ పక్షాలు ముఖ్యంగా సాయిబ్ సలామ్ వర్గం ఎంతవరకు ఆమోదించునో స్పష్టంకాలేదు. నూతన అధ్యక్షునకు మాజీ అధ్యక్షుడు, వారి అనుచరుల సహకారం లభించే అవకాశం లేదు. సాయిబ్ సలామ్ శ్రీ చీహాబ్ ఎన్నికను ఆమోదించినందువల్ల ప్రధాన ప్రతిపక్షాలు నూతన అధ్యక్షునితో సహకరింపగలవనే అభిప్రాయం కలిగింది. శ్రీ చీహాబ్ మంత్రివర్గ నిర్మాణంతో దేశంలోని వివిధ రాజకీయపక్షాల సహాయ సహకారాలను ఎంతవరకు పొందకలుగుదురో వెల్లడి అవుతుంది. నేడో రేపో మంత్రివర్గ నిర్మాణం పూర్తి కావచ్చును.

అయితే లెబనాన్‌నుంచి అమెరికాసేనల ఉపసంహారము పూర్తి అయినగాని దేశంలోని పరిస్థితులు అదుపులోనికి రావు. విదేశీసేనలున్నంతవరకు శ్రీ చీహాబ్ ప్రతికూల వర్గాలు అరాచకచర్యలను ప్రారంభించడానికి పూర్తి అవకాశాలున్నవి.

నూతన అధ్యక్షుడు లెబనాన్ పార్లమెంటులో వివరించిన విధానము పశ్చిమరాజ్యాలకు అంగీకారం కాదు. లెబనాన్ అరబ్ రాజ్యాలతో, ముఖ్యంగా సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఇరాక్‌లతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొనడం పశ్చిమ రాజ్యాలకు ఎప్పటికీ సమ్మతం గాదు. శ్రీ చీహాబ్ ఇరాక్, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లతో స్నేహసంబంధాలను వృద్ధిచేసుకొనసమయంలో సాయిబ్ సలీం ప్రభృతులు వీరితో సహకరింపక పోవచ్చును. శ్రీ చీహాబ్ అనేక క్లిష్టసమస్యలను పరిష్కరింపవలసి వున్నది. పరస్పర విరుద్ధ భావాలు గల రాజకీయ పక్షాల సహాయ సహకారాలను పొందవలసి వున్నది. వీరి కృషి సఫలం కానిపక్షంలో లెబనాన్‌లో తిరిగి అంతర్యుద్ధం ప్రజ్వరిల్లక తప్పదు. ఈ పరిస్థితి పశ్చిమాసియాకేగాక అఖిల ప్రపంచానికే విపత్కరం. లెబనాన్‌లోని రాజకీయపక్షాలు, ఇతర అరబ్ రాజ్యాలు శ్రీ చీహాబ్ కృషి ఫలప్రదం కావడానికి సర్వవిధాలా తోడ్పడవలసి వుంటుంది.

పాఠశాలల్లో రోజు 10 నిముషాలు మౌనం

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: పాఠశాలల్లో, ప్రతిరోజూ 10 నిముషాల పాటు మౌనంధరించి క్రమశిక్షణ పాటించడం మంచిదని, కేంద్ర ప్రభుత్వం [illegible] అస్సాం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు, డా॥ శ్రీ మాలి ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

ఆంధ్రదేశంలోని పాఠశాలలో ఇటువంటి ఆచారం పూర్వంనుంచీ ఉందని, ఆంధ్రప్రభుత్వం తెలిపింది. కేంద్రం సూచనను అమలుజరపడానికి, తతిమ్మా రాష్ట్రప్రభుత్వాలు ఏ చర్య తీసుకొన్నదీ తెలపలేదని విద్యామంత్రి అన్నారు.

మంత్రులు, అధికారులు తమపిల్లల్ని ప్రాథమిక పాఠశాలలకు పంపుతున్నారా అని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ సింహాసన సింగ్ అడిగారు.

మంత్రుల స్వవిషయాలకు సంబంధించిన ప్రశ్నలు అడుగరాదని సభాపతి అన్నారు.

రాజ్యాంగంప్రకారం ప్రజలు తమ పిల్లల్ని ఏ పాఠశాలకైనా యథేచ్ఛగా పంపవచ్చని విద్యామంత్రి జవాబు చెప్పారు.

లెబనాన్ కొత్త అధ్యక్షుడు

ఏదేశీ సైన్యాలను పంపివేస్తారని హామీ

బీరూట్, సెప్టెంబరు 23: లెబనాన్ అధ్యక్షుడుగా జనరల్ చీహాబ్ నేడు పదవిస్వీకారం చేశారు. పదవిని స్వీకరించినవెంటనే ఆయన అధ్యక్షభవనానికి వెళ్లారు. అక్కడ పాత అధ్యక్షుడు శ్రీ చామూన్ పర్యవధికాలాన్ని కొత్త అధ్యక్షునిపరంచేసి, ఆయన్ను సర్వదేశాలరాయబారులకు పరిచయం చేశారు.

జనరల్ చీహాబ్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ ప్రభుత్వంలో ఎవరువుంటేది రేపు తెలుస్తుంది.

దేశాధ్యక్ష పదవిని స్వీకరించిన జనరల్ చీహాబ్ ఇల్లాఅన్నారు: లెబనాన్‌నుంచి విదేశీబలాలు త్వరలో వెళ్ళిపోయేట్లు చూస్తాను. దేశంలో పక్షపాతి రహితంగా, అన్నివర్గాల దగ్గరనుంచి ఆయుధాలు పుచ్చేసుకుంటాను. అన్నిదేశాలతోను స్నేహభావంతో వ్యవహరిస్తాను. ముఖ్యంగా అరబ్ లీగు, అరబ్ దేశాలతో స్నేహంచేస్తాను. నేను అనుసరించే విధానాలకు అరబ్ లీగు ఒప్పందము, సమితి ధర్మపత్రాలు ప్రాతిపదికలుగా వుంటాయి. లెబనాన్ రాజ్యాంగాన్ని పాలించడం నాపని. దేశానికి స్వాతంత్ర్యాన్ని కాపాడటం నావిధి. ఆ పనులు చేస్తాను.

భారత ప్రతిపాదన: సమితి నిరాకరణ

(1 వ పేజీ తరువాయి)

కాంబోడియా, ఘనా, దేశాల ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు.

మీనన్ ప్రసంగం

చర్చను సమాధానమిస్తూ భారత రక్షణ శాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ ఇలా చెప్పారు: "చర్చలో మొత్తం 22 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమితి ఈసమస్య గురించి చర్చించకూడదనే వాదంలో పటుత్వం లేదని దానివల్ల స్పష్టం అవుతున్నది.

"ఏ సమస్యనికి కారణమైన సమస్యను చర్చించడానికి నిరాకరించడం వల్ల వైషమ్యం పెరుగుతున్నది. సమితి ఈసమస్యను చర్చించడం సమితికే మంచిది.

"దూరప్రాచ్యంలో భద్రతపై ఆసియా భద్రతిత్వం ఆధారపడి ఉన్నది. ఈ విషయంలో అమెరికా యూరోపు దేశాల ప్రతినిధులు అవలంబించిన వైఖరిని ఆసియాలో అధిక సంఖ్యాకులు హర్షించరు.

"దూరప్రాచ్యంలో కొంత ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని అమెరికా కోరుతున్నట్లు భారత ప్రభుత్వం భావించడంలేదు. అయితే లాంగ్ ద్వీపం, స్టాటెన్ ద్వీపం, మార్తాస్ వైన్‌యార్డ్ ఏవిధంగా అమెరికాలో భాగమో అదేవిధంగా చైనా తీర ప్రాంతపుదీవులు కూడా చైనాలో భాగం. క్వీమూయ్, మట్సూలు చైనా భూభాగానికి చెందినవిగా ఉన్నవి. ఫార్మోజా జలసంధి ప్రాంతానికి చెందినవికావు.

"చైనా శతఘ్నిశాల్పులకు క్వీమూయ్‌లో 1,000 మంది ప్రజలు నిహతులైనారని శ్రీ లాడ్జి చెప్పారు. కాని సెప్టెంబరు 15 వ 40 మంది మృతి చెందారని 'టైమ్' పత్రిక ప్రకటించినది."

"తీరప్రాంతపు దీవులవిషయంలో పొసుతున్న సంఘర్షణ కొత్తదికాదు. గత 30 ఏళ్ళుగా పొసుతున్నదే. ఇది చైనాలోని ఉభయపక్షాలకు సంబంధించినది. ఇతరులు జోక్యంచేసుకొనరాదు.

"చైనా ప్రాతినిధ్యం సమస్యను త్రోసివేయక చర్చించితే పరిష్కార మార్గం లభిస్తుంది."

శ్రీ మీనన్ ప్రసంగానికి ప్రతినిధులు హర్షధ్వనాలు చేశారు.

ఆఫ్రికా ఆసియాదేశాల ప్రతినిధుల సమావేశం

సమితిలో సభ్యత్వంఉన్న ఆఫ్రికా ఆసియాదేశాల ప్రతినిధులబృందం నేడు ఇక్కడ సమావేశమై ఇప్పటికే చర్చలు జరిపారు.

ఆల్జీరియా జాతీయ విమోచనోద్యమ ప్రతినిధి [illegible] ఇటీవల నెలకొల్పిన 'స్వతంత్ర ఆల్జీరియా ప్రభుత్వం' గురించిన వివరాలు తెలియపరిచారు. చాలాదేశాలు ఈ ప్రభుత్వాన్ని గుర్తించినవనికూడా తెలియపరిచారు.

సమావేశంలో నిర్ణయాలు ఏమీ జరుగలేదు.

చాంగ్‌తో అమెరికా సేనానుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

తుడు శ్రీ చెంగ్ చెన్గ్ హెచ్చరించారు.

"అమెరికా సామ్రాజ్యవాదులు హిట్లరు వారసత్వాన్ని పుచ్చుకున్నారు. ప్రపంచం అంతేను తమ ఆధిపత్యంలోకి తెచ్చుకోవాలని వీరు చూస్తున్నారు. ఇప్పుడు చైనా భూభాగం అయిన తైవాన్‌ను ఆక్రమించుకున్నారు. చైనామీద దాడికి దాన్ని స్థావరంగామారుస్తున్నారు" అనికూడా ఆయన చెప్పారు.

ఆస్ట్రేలియా ఆలోచన

చైనా సమీప తీరద్వీప సమూహ వ్యవహారాన్ని గురించిన తిగాదాను సమితిలో ఫిర్యాదు చెయ్యడానికి ఆస్ట్రేలియా ఆలోచన చేస్తున్నట్టు ఆదేశం తాత్కాలిక విదేశాంగమంత్రి సర్ ఫిలిప్ మేక్ బ్రిడ్జి తమపార్లమెంటులో ప్రకటించారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ హెచ్.బి. ఇవాట్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇంకా ఈలాఅన్నారు: "ఈ తిగాదాను సమితికి తీసుకుపోవడం గురించి మేము ఆలోచిస్తున్నాము. ఫార్మోజాప్రాంతంలో ఏమి జరుగుతోందో, ఏరోజు సంగతి ఆరోజు తెలుసుకుంటూనే వున్నాము."

అమెరికా విదేశాంగశాఖ ప్రయాసం

క్విమూయ్‌నుకి పడిపోయే పరిస్థితి ఏర్పడితే, చైనామీద కోమింటాంగ్ దళాలను అమెరికా ఉసికొల్పుతుందని అమెరికాలో కొన్ని పత్రికలు వ్రాస్తున్నాయి. ఈ వార్తలను గురించి విలేఖరులు అమెరికావిదేశాంగశాఖ అధికారులను ప్రశ్నించగా, ఆ అధికారులు ఏమి చెప్పడానికి నిరాకరిస్తున్నారు.

ఈ రకం ప్రశ్నలకు సమాధానం ఇస్తూ విశేషాంగశాఖ వాక్తాధికారి శ్రీ లింకోల్న్ వైట్ ఇలా అన్నారు: ఫార్మోజా పరిస్థితి కేకలిడ దగ్గర నుంచి అమెరికా, అమెరికా మిత్రదేశాలు చాలా ఓర్పును, సంయమనాన్ని ప్రదర్శిస్తూ వచ్చాయి. కమ్యూనిస్టులు ఘోరంగా ప్రవర్తిస్తున్నా సహిస్తూ వచ్చాయి."

ఇంతకంటే ఆయన ఏమీ చెప్పలేదు. ఈ మాటల అర్థం ఏమిటని అడిగా, నేను చెప్పవలసింది ఇంకా ఏమీ లేదని శ్రీ వైట్ అన్నారు.

అయితే వార్సా సమాలోచనలలో అమెరికా చైనాను ఈవిధంగా హెచ్చరించి వున్నదని అమెరికాలోని కొన్నిపత్రికలు వ్రాస్తున్నాయి.

భూటాన్‌స్వాతంత్ర్యం శ్రీ నెహ్రూ హామీ

(1 వ పేజీ తరువాయి)

అన్నారు. "ఇతర్రా ఏమి జరిగినా సరే, మన రెండు దేశాలు శాంతిని కాపాడుకోవాలి. పరస్పరం సహాయం చేసుకుంటూ శాంతిసాధన నడవాలి" అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. భూటాన్ మహారాజా భారతదేశం వసారని, మన ఉభయుల స్నేహ సంబంధాలను మరింత దృఢం చేస్తారని ఆశిస్తున్నాను. నేను మళ్లీ ఈ దేశాన్ని దాటివెడతాను (తిరుగు ప్రయాణాలలో) అట్లా వెళేటప్పుడు, నా హృదయంలో కొంత భాగాన్ని, ఈ పర్వతాలలో వదిలివెడతాను, అని ప్రధాన మంత్రి అన్నారు.

ఉపన్యాసం అయిన తరువాత, ముసుగు వరసుల నాట్యవిన్యాసాలను శ్రీ నెహ్రూ తిలకించారు. పథకం, సృజనాత్మక ప్రదర్శనాలకూ వచ్చిన 6200 మందికి ప్రధాన మంత్రి తిరస్కరం లేనిరు ఇచ్చారు. లేనీటివిందు అయిన పిమ్మట బాలికలకు జానపదనృత్యాలు ప్రదర్శించారు. మహారాజా పనూరి పహా, ఐదేళ్ళిలోపు పిల్లలు సామూహిక వృత్తిం ప్రదర్శించడం చెప్పుకోదగ్గ విశేషం.

కాంబేలో నూనె

(1 వ పేజీ తరువాయి)

యాలపై ప్రభుత్వానికి సలహాలు కూడా ఇస్తుంది" అని ఆయన అన్నారు.

పెట్రోలియం ధరలు

ఈ దేశంలో విక్రయించే పెట్రోలియం సరుకుల ధరల విషయమై విదేశీ నూనెకంపెనీలతో జరుగుతున్న సంప్రదింపులు గురించి చెబుతు మదపేశం ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

"అయితే రకరకాల మరణులపై కొన్నేళ్ళక్రితంవిదేశీనూనెకంపెనీలతో కుదుర్చుకొన్న ఒడంబడికలను ప్రభుత్వం గౌరవిస్తుంది. ఇవాళ పరిస్థితులు మనకు అనుకూలంగా మారాయని, ఒడంబడికలను మార్చడానికి వీల్లేదు. ఏపనైనా తప్పగా చెస్తుంటే అలాకాదు సరిగా చేయండని మన మిత్రులకు-నూనె కంపెనీలకు చెబుతాం. మా అభిప్రాయాన్ని కూడా ఆలకించి అర్థం చేసుకోండని నచ్చచెప్పి చూస్తాం. ఉభయపక్షాలు సదభిప్రాయంతో [illegible] పట్టయితే ఏ దారుకంగా పరిష్కారం కుదురుతుందని, వెనుకటి ఒప్పందం సాధ్యగా నడుస్తుందని మా నమ్మకం" అని శ్రీ మాలవ్యా అన్నారు.

దర్శన సందర్భంలో, శ్రీ టి. సి. ఎన్. మీనన్ (కమ్యూ) మాట్లాడుతూ, పాశ్చాత్య నూనెకంపెనీలకు ఒప్పగించిన, నూనెగనుల పరిశోధన ఎట్లా సాగుతున్నదీ ప్రభుత్వం సమీక్షిస్తూఉండాలని సూచించారు. ప్రపంచంలో నూనె సంపద అంతా ఈ కంపెనీలు గుంజుకొన్నాయని, కొత్తగా నూనెగనులను శోధించాలన్న ఆసక్తి వీటికి ఉండదని, అందుచేత ఈ కంపెనీలను ప్రభుత్వం సమ్మె ఊరుకోరాదని శ్రీ మీనన్ అన్నారు.

ఈ ప్రశ్నలకు, శ్రీ మాలవ్యా సమాధానం చెప్పకుండా "పశ్చిమ బెంగాలులో సాండర్డ్ వాక్యూం నూనెకంపెనీ సాగిస్తున్న పరిశోధనవల్ల కొన్ని ఫలితాలు కన్పించవచ్చు" అన్నారు.

శ్రీలంక ప్రభుత్వాన్ని కూలద్రోసే ఆలోచన

బండారునాయకే ప్రకటన

కొలంబో, సెప్టెంబరు 23: ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి ఆలోచన జరుగుతున్నట్లు తమకు అందిన వర్తమానాన్ని పురస్కరించుకొని, దేశంలో యిప్పుడు అదుపులో ఉన్న ప్రజారక్షణ చట్టాన్ని మరికొంత కాలంపాటు పొడిగించవలసినదిగా, శ్రీలంక ప్రధాని శ్రీ సాలమన్ బండారనాయకే, ప్రజాప్రతినిధుల సభలో నేడు కోరారు. దేశం అంతా గందరగోళంగా ఉన్నదని గూడా వీరన్నారు.

గత మేలో జాతివిద్వేషం పెచ్చరిల్లి కొన్ని అవాంతర సంఘటనలు జరిగినప్పటినుంచి యీ చట్టం అమల్లో ఉన్నది.

1956 లో ఎన్నికలు ప్రారంభమైన రెండవరోజు లగాయితు, లోగడ అధికారంలో ఉన్న సమ్మెళ జాతీయ పక్షము, తన ప్రభుత్వాన్ని కూలద్రోసే ఉద్దేశంతో కొన్ని పరిస్థితులను కల్పించటానికి యత్నించిందని, శ్రీ బండారనాయకే తెలిపారు.

గుడ్డు బండిప్రమాదంలో గాడ్డుకు తీవ్రగాయాలు

జంషెడ్‌పూర్, సెప్టెంబరు 23: తాతానగర్‌కు 10 మైళ్ళలో ఒకగుడ్డు బండి తాలూకు గాడ్డు పిట్టే, దురోక వాగనూ పట్టాలుతప్పాయి. గాడ్డుపెట్టెకౌలలో ఒకటి ఇరుసునుంచి తొలగిపోయినందున ఈప్రమాదం వాటిల్లింది. గాడ్డుకు తీవ్రమైనగాయాలు తగిలాయి. ప్రమాదపరిస్థితిలో అతని ఆస్పత్రికి చేర్చారు.

తూర్పు పాక్ శాసన సభలో కొట్లాట

ఐదుగురికి గాయాలు: సభాపతి ప్రవేశానికి పోలీసుల ఆటంకం

ఢాకా, సెప్టెంబరు 23: తూర్పు పాకిస్తాన్ శాసనసభలో నేటి మధ్యాహ్నం మళ్ళీ కొట్లాట జరిగింది. ఉపసభాపతి షహీద్ అలీ, నలుగురు ప్రతిపక్షసభ్యులు గాయపడ్డారు. కృషిక్ శ్రామిక్ పార్టీ ఉపాధ్యక్షుడు సయిద్ అజీజుల్ హక్‌కు తీవ్రంగా గాయాలు తగిలి స్పృహ తప్పిపోవడంవల్ల, ఆసుపత్రిలో చేర్చారు.

సభాపతిగదిని పోలీసులు చుట్టుముట్టి, ఆయనను తమ గదిలోనికిగాని, శాసనసభ హాలులోనికిగాని రానీయలేదు.

శాసనసభ లాబీలలోకూడా అనేకమంది సాయుధపోలీసులను నియమించారు. శాసనసభ ప్రాంగణం చుటూ సాయుధపోలీసులను కాపలా ఉంచారు. శాసనసభ్యులను తప్ప మరెవ్వరినీ లోనికి రానీయలేదు.

ఈరోజు మధ్యాహ్నం శాసనసభ తిరిగి సమావేశమైనప్పుడు కొట్లాటజరిగింది. ఇందువల్ల ఐదుగురు గాయపడ్డారు. కృషిక్ శ్రామిక్ పార్టీవాయకుడు యూసఫ్ అలీ చౌదురికికూడా గాయాలు తగిలి రక్తంకారింది. ఈయననుకూడా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. పని మంత్రి అహమ్మద్ (ముస్లింలీగు), అబ్దుల్ లతీఫ్ బిశ్వాస్ (కృషిక్ శ్రామిక్) లకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

శాసనసభలోనికి సభాపతి వచ్చే ద్వారాన్ని తెరువగానే, సభాపతి వేదికపై పోర్టంటు నిలబడ్డాడు.

శాసనసభ సమావేశం ప్రారంభం కాగానే సభాపతి స్థానం ఖాళీగా ఉన్నదనుచు ఉపసభాపతి అంజీద్ అలీ వెళ్ళి ఆ కుర్చీలో కూర్చున్నారు. ఇందుకు ప్రతిపక్షసభ్యులు తీవ్రమైన అభ్యంతరణను తెలియజేశారు. ఉపసభాపతిపై తమ చేతికందిన పరికరాలను విసిరివేశారు. ఇందువలన షమ్షీద్ అలీ ముఖంపైగాయాలు తగిలి, రక్తంకారింది. ఈ సమయంలో సాయుధపోలీసులతో జిల్లా మేజిస్ట్రేటు శాసనసభలో ప్రవేశించాడు. అప్పుడు ప్రతిపక్షనాయకుడు అబు హుసేన్ సర్కారీ ఉపసభాపతిని సభాపతి స్థానంనుండి వైదొలగవలసిందని కోరుతున్నాడు.

ఈ సమావేశానికి పత్రికా ప్రతినిధులు ఎవ్వరూరాలేదు. కాని సభలో జరిగిన విషయాలు పరిశీలించినవారిపై విషయాలు తెలిసాయి.

ఉపసభాపతి శాసనసభనుండి బయటకు వెళ్ళిపోయారు. ఆయనను ఒక ప్రతిపక్షవ్యక్తిగా ఉపసభాపతిపదవిలో కొనసాగడంవల్ల ఆయనకు గాయాలు తగిలాయి. అందువల్ల ఆయనను ఢాకా వైద్యశాలకు ఆసుపత్రిలో చేర్పవలసి వచ్చింది.

ఉపసభాపతి వెళ్ళిపోగానే, అధ్యక్షజాబితాలోని సభ్యుడు సయిద్ జియా హసన్ సభాపతి స్థానాన్ని ఆక్రమించగా, అధ్యక్షజాబితాలోని మొదటి సభ్యుడు సయిద్ అజీజుల్ హక్ ఇందుకు అభ్యంతరం చెప్పారు. సభాపతి స్థానాన్ని ఆక్రమించేందుకు హక్ వెళ్లారు. ఈ సమయంలో శాసనసభలోని పోలీసులకు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య సంఘర్షణ ప్రారంభమైంది. అధ్యక్షునికి ఎలాంటి దెబ్బలు తగులకుండా, పోలీసులు కుర్చీలు అడ్డుపెట్టి, ప్రతిపక్ష సభ్యులను నిరోధించారు. అప్పుడు జరిగిన కొట్లాటలో ప్రతిపక్ష సభ్యులను చాలామందిని బయటకు గెంటివేశారు. శాసనసభ బయటకూడా చాలా అల్లరి జరిగింది. సయిద్ అజీజుల్ హక్‌ను, యూసఫ్ అలీచౌదురీని, మరో ఇద్దరు ప్రతిపక్ష సభ్యులను పోలీసులు కొట్టినట్లు తెలిసింది.

ముగ్గురు సభ్యుల అరెస్టు

శాసనసభలో ముగురు సభ్యులను అరెస్టుచేసి, తరువాతి జామీనుపై విడుదల చేశారు.

రాజకీయ పక్షాల మధ్య విభేదాల దృష్ట్యా ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా ఢాకాలోను, నగర పరిసరాలలోను జిల్లా మేజిస్ట్రేటు 144 వ సెక్షన్‌ను అమలు చేశారు.

బయటివారు శాసనసభలో ప్రవేశించి, తమకు ఆటంకం కలుగచేసినందుకు నిరసనగా రామ్నా శాసనసభ సమావేశాలకు హాజరు కారాదని పాకిస్తాన్, విదేశీ వార్తాపత్రికల, వార్తా సంస్థల ప్రతినిధులు నిశ్చయించారు.

ఆంధ్ర సాంఘిక, ఆర్థికస్థితి

గణాంకశాఖ ఉద్దేశం

హైదరాబాదు, సెప్టెంబరు 23: వరసగా పంచవత్సరంలో జాతీయ సాంపుల్ సర్వేవారితో కలిసి రాష్ట్రంలోని సాంఘిక ఆర్థికపరిస్థితుల పరిశీలన చేయించాలని గణాంకశాఖ ఉద్దేశించారు.

రాష్ట్రానికి ప్రత్యేకంగా కావలసిన వివరాలతోపాటు ప్రజల ఆదాయం, వ్యయాలు, మిగులుకూర్పు, టోకుధరలు, చిల్లరధరలు, ఉద్యోగ, నిరుద్యోగాలు, భూమి వినియోగానికి సంబంధించిన వివరాలనుకూడా సేకరిస్తారు.

పని కేంద్రాలకు వినియోగదారుల సూచీలను తయారుచేసే ఉద్దేశ్యంతో నిర్ణీతపట్టణ కేంద్రాలలోని కార్మిక, మధ్యతరగతి జనం జీవనవిధానంగూర్చి కూడా పరిశీలించదలచారు.

మతసంస్థలు: వారసత్వం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతీర్పు

హైదరాబాదు, సెప్టెంబరు 23: గార్డియన్ల నియామకం చట్టం 7 వ నిబంధనలోని ఆస్తులు అనేపదం నిర్వచనం ప్రకారం ఒకమతసంస్థ ధర్మకర్తృత్వం వారసత్వానికి ఆస్తియేఅవుతుంది. కనుక వారసుడు అయిన ధర్మకర్త మైనరు అయితే గార్డియనను న్యాయస్థానం నియమించవచ్చునని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు నిర్ణయించారు. ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు శ్రీయుతులు పి. సత్యనారాయణరాజు, శ్రీనివాసాచారి గారలు ఈ తీర్పు చెప్పారు.

బందరునివాసి శ్రీ కాసేటి అంజయ "అంజనేయదాస శ్రీరామానుజకూటం" అనే ధర్మసంస్థను ఏర్పాటుచేసి దానికి కొంతఆస్తి ఇచ్చాడు. ఆసంస్థకు అయ్యనే ధర్మకర్త. తనవంశంవారే సంస్థకు ధర్మకర్తలుగా ఉండాలని ధర్మనిధి వీలునామాలో వ్రాశాడు. తనకొడుకు చిన్నవాడైనందున ఈ దరఖాస్తుదారుని గార్డియన్‌గా అంజయ్య ఏర్పాటుచేశాడు. గార్డియన్‌గా ధర్మసంస్థఆస్తిని దరఖాస్తుదారు దుర్వినియోగం చేసున్నాడని ఆరోపిస్తూ ఇంకొక గార్డియన్‌ను నియమించవలసినదిగా మైనరుకు దగ్గర చుట్టాలయినవారిలో కొందరు కృష్ణాజిల్లా కోర్టులో దరఖాస్తుపెట్టారు. ఈ ఆస్తి మైనరుదికాదు కనుక గార్డియన్లచట్టం ప్రకారం ఈ మైనరుకు గార్డియన్‌ను నియమించడానికి వీలులేదని దరఖాస్తుదారు ఆక్షేపణ చెప్పాడు. ఆ ఆక్షేపణను జిల్లాకోర్టు తీసివేయగా దరఖాస్తుదారు అప్పీలు వేశాడు. ఉభయుల వాదనలు విన్నతరువాత న్యాయమూర్తులు పైవిధంగా తీర్పు చెప్పారు. హైకోర్టు న్యాయమూర్తుల తరపున ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి తీర్పు చదివారు. దరఖాస్తుదారువాదనను న్యాయమూర్తులు తోసివేసి మైనరు ఆస్తికి గార్డియన్‌ను నియమించనిచో మైనరుఅయిన ధర్మకర్తకుకూడా గార్డియన్‌ను నియమించవచ్చునని నిర్ణయించారు. దరఖాస్తుదారు తరపున శ్రీ ఎన్. రాజేశ్వరరావు, ప్రతివాది తరపున శ్రీ పి. మల్లికార్జునరావు వాదించారు.

శాస్త్రవిజ్ఞానాభివృద్ధి

ప్రొఫెసర్ ఠాకర్ నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: భారతదేశంలో శాస్త్రవిజ్ఞానము, సాంకేతిక విజ్ఞానము త్వరితగతిని అభివృద్ధి చెందడానికి ఏమిచెయ్యాలో ప్రొఫెసర్ ఎం. ఎస్. ఠాకర్ నేడు చెప్పారు.

ప్రొఫెసర్ ఠాకర్ శాస్త్రవిజ్ఞాన పారిశ్రామిక పరిశోధన పరిషత్తు డైరెక్టరు-జనరలు. ఈ మధ్యనే రష్యాకు వెళ్ళివచ్చారు.

శాస్త్రవిజ్ఞానాభివృద్ధి, సాంకేతిక విజ్ఞానాభివృద్ధులను గూర్చి ప్రొఫెసర్ ఠాకర్ ఒక నివేదికను తయారుచేసి ప్రభుత్వంవారికి సమర్పించారు. ఆ నివేదికను శాస్త్రపరిశోధనశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ రాజ్యసభ ముందు వుంచారు. అందులో ప్రొఫెసర్ ఠాకర్, ఈ అభివృద్ధి నిమిత్తం జరగవలసి వున్న పనులను ఈ విధంగా వివరించారు:

(1) దేశంలో విద్యకు సంబంధించిన సర్వసమస్యలను పునః ఆలోచించి, కింది తెరగతులనుంచి పై విద్యలదాకా అన్ని దశలలోను శాస్త్రవిజ్ఞాన విద్యలను బోధించేందుకు అనువుగా సంఘటితమైన కార్యక్రమాన్ని ఒక దాన్ని తయారుచెయ్యాలి.

(2) దేశంలో శాస్త్రపరిశోధనలు, సాంకేతిక పరిశోధనలు సాగిస్తున్న సర్వవ్యవస్థల కార్యకలాపాలను సన్నద్ధం చేసి, పనులుజరిగేట్లు చూడ్డానికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలి.

(3) పరిశోధనలవల్ల తేలిన ఫలితాలు వెనువెంటనే ఆచరణలో పెట్టడానికి పూనిక వుండాలి.

(4) పరిశోధనలకు అవసరమైన పరికరాలను తయారుచేయడానికి ఒక వ్యవస్థ వుండాలి.

(5) శాస్త్రీయ సమాచారాన్ని, సాంకేతిక సమాచారాన్ని అందరికీ అందేట్లు చెయ్యడానికి కేంద్రీయ వ్యవస్థను నెలకొల్పాలి.

ప్రొఫెసర్ ఠాకర్‌తో పాటు మరో 15 మంది శాస్త్రవేత్తలు గూడా రష్యాకు వెళ్ళారు. వీరంతా అక్కడ మూడు వారాలపాటు పర్యటనం చేసివచ్చారు.

ఆంధ్ర భూసంస్కరణలు

గరిష్ఠ పరిమితికి ప్లానింగ్ కమిషన్ ఆమోదం

సింగరేణి గనులలో కేంద్రానికి నూటికి నలభైమంతుల వాటాలు

["ఆంధ్ర పత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెం 24: "భూస్థితి గరిష్ఠాదాయ ప్రమాణం సాలుకు రు 5,4000 గా నిర్ణయించే ప్రతిపాదనను ప్రణాళికల నిర్ణాయక సంఘమూ, భారత ప్రభుత్వమూ ఆమోదించిన మాట నిజము. అయితే ఇంతవరకూ భూమి సంస్కరణల బిల్లుల సమూనాలను తయారుచెయ్యని రాష్ట్రాలన్నింటికీ సమూనాగా ఆంధ్రప్రదేశ్ బిల్లు ఉపయోగపడుతుందా అనే దృష్టితో కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో మేము సమాలోచనలు జరిపాము." అని ముఖ్యమంత్రి శ

ఎరువుల అమ్మకానికి అనుమతులు

అక్టోబరు మొదటి తేదీ నుంచీ పొందాలి

హైదరాబాదు, సెప్టెంబరు 23: ప్రభుత్వ అనుమతి లేకుండా 1958 అక్టోబరు మొదటి తేదీనుంచీ ఎరువులను వ్యాపారస్థులెవరూ అమ్మరాదు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు ప్రకారం సమీప దైతే తప్ప ఆరోజునుంచీ ఎరువులు అమ్మకం, పంపిణీ, అమ్మచూపడం వంటివేమీ ఎవరూ చెయ్యరాదు. యీ ఉత్తరువు ప్రకారం వ్యాపారస్థులను వ్యవసాయశాఖ డైరెక్టరు నమోదు చేస్తారు.

'మీలాదీనబీ'కి ముస్లిమ్‌లకు సెలవు

హైదరాబాదు, సెప్టెంబరు 23: ఈ నెల 26 ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సెలవు. మీలాదీనబీ ఈ నెల 27న అయితే ముస్లిమ్ ఉద్యోగులందరికీ ఆరాడు కాజువల్ సెలవు ఇవ్వబలసి వచ్చేదనీ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

కావలెను

శాల్వలకు విరామకాలంలో పని చేయుటకు ఏజెంట్లు కావాలి. వివరములకు ఉచితంగా పంపే సమాచారాలకు వెంటనే వ్రాయండి.

GIRSON KNITTING WORKS, LUDHIANA-(54.)

దక్షిణ రైల్వే

ప్రత్యేక రైళ్లకు దరఖాస్తులు దాఖలు చేయు విధానము:

దక్షిణ రైల్వే మీద యే స్టేషనునుండి గాని బయలుదేరు ప్రత్యేక రైళ్లకు దరఖాస్తులను జనరల్ మేనేజర్ (ట్రాన్స్పోర్టేషన్), దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి పంపుకోవలెను.

2. పాలములలో వ్యవసాయపుపనులు లేనప్పుడు, రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వములు రైతులకై ఏర్పాటుచేసే నడిపే ప్రత్యేక రైళ్లకున్నూ, పాఠశాలలు పనిచేయని రోజులలో విద్యార్థులు / ఉపాధ్యాయుల ప్రయాణములకున్నూ వచ్చే దరఖాస్తులు, విరు దరఖాస్తులేనీవి లేదీ ప్రకారం వరుసక్రమాన ఉండబడును. కిసాన్ స్పెషల్ రైళ్లకైపంపుదరఖాస్తులతో వానిని ప్రోత్సహించు రాష్ట్ర ప్రభుత్వంనుండి, నిర్ణయించిన ఫారములలో వ్రాసిజతలో పరిశీలకుడు పంపవలెను. అట్టి పర్టిఫికేటు ఒక్కొక్కటి ఒక్కొక్క రైలుకు మాత్రమే పనికొచ్చునని తెలుపబడును.

3. దరఖాస్తులు దాఖలైన వరుసక్రమమున తీర్మానింపబడును. ఈ దరఖాస్తులు నిర్ణయించిన ఫారములో ఉండవలెను. కిసాన్‌లు, విద్యార్థులు / ఉపాధ్యాయుల ప్రత్యేక రైళ్లకు ఇతర రైళ్లకంటే ప్రాధాన్యమీయబడును. అనగా కిసాన్‌లు, విద్యార్థులు/ఉపాధ్యాయుల రైళ్లకు దరఖాస్తులు రిజిస్టరైన తేదీనాటి నుండి ముందు మూడు నెలల్లోగా రిజిస్ట్రైనట్టియు, రైల్వేవారిచే ఎట్టి హామీలు ఇవ్వబడ్డట్టియు, రైళ్లకంటె ముందుగా ప్రాధాన్యము కలుగును.

4. ప్రత్యేక రైళ్లు నడుపు విషయములోను, సాధారణ నిబంధనలు, సలహాయున్ను నిర్ణయించిన దరఖాస్తు ఫారములకున్ను, జనరల్ మేనేజరు (ట్రాన్స్పోర్టేషన్), దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారిద్వారా పొందవలెను. ఆఫీసువనిచేయు వేళలలో స్వయముగా గూడదరఖాస్తులు పొందవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు
మద్రాసు-3 : 12-9-58.

ఒంగోలుతాలూకా గురవారెడ్డిపాలెం గ్రామంలోని నలమలపు అంకిరెడ్డిభార్య అంజమ్మ తెలియవర్చునది.

వారి భర్త నలమలపు అంకిరెడ్డిని,తనతో సంబంధంలేని తన ప్రథమభార్య వెంకమ్మ ఈ నెల రే 17 దిన చాలా జబ్బుస్థితిలో మరణస్థితిలో తప్పియుండిగా నేనులేని తరుణమున మానం. వెంకటసుబ్బారెడ్డి, మేకలగోటిరెడ్డి, శేషరపలి వెంకట్రామిరెడ్డి వగైరాల సహాయముతో వాయింటిలో అక్రమ ప్రవేశముచేసి కాలుతో దొడ్డుటికో తీసుకొని పోయినారు. మతిలేని ఆయనపై వ్రాయబడు పత్రములు చెల్లనేరవు. వారి తెలిసిన వారు ఆయనజాడ తెలుప ప్రార్థన క్రిమినల్ చర్య తీసుకొనబడుచున్నది.

నలమలపు అంజమ్మ నివాసి.
కె. వెంకటేశ్వర్లు, అడ్వకేటు.

ఆహార, వ్యవసాయ శాఖ

ధాన్యము/బియ్యము వేలం.

ST. I (P & D) 28019/57/A. విల్లింగ్‌డన్ ద్వీపం, కొచ్చిన్ పండిత సెంట్రల్ స్టోరేజి డిపోవద్ద, 4-10-58 తేదిన ఉదయం 11 గం॥ లకు, రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మద్రాసు వారిచే కొచ్చిన్. క్విలన్, తిరువేంద్రం, కోయంబతూరు, తిరుచినాపల్లి సెంట్రల్ స్టోర్స్ డిపోలలో నిల్వయున్న 4226 మణుకుల బియ్యం, 8-00 మణుకుల ధాన్యం విక్రయింపబడును. వేలము షరతులు, నిబంధనలు డిప్యూటి డైరెక్టర్ (ఫుడ్) సెంట్రల్ స్టోరేజి, విల్లింగ్‌డన్ ఐలెండు, కొచ్చిన్-3 వారికి దరఖాస్తు చేసి, ఉచితంగా పొందవచ్చును.

DA 540 (22)

పశ్చిమగోదావరి, చిత్తూరుజిల్లాల ప్రాథమిక పాఠశాలలు

ప్రభుత్వం తననిర్వహణలోకి తీసుకొంటుంది

హైదరాబాదు, సెప్టెంబరు 23: పశ్చిమగోదావరి, చిత్తూరుజిల్లాలలోని ప్రాథమిక పాఠశాలలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకొంటుంది.

సెల్లూరుజిల్లాలో ఈప్రయోగాత్మక పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రారంభించి విశాఖపట్టణం, అనంతపురం జిల్లాలలోకూడా అమలు జరిపింది: నిర్వహణ సరిగాలేని పాఠశాలలను మాత్రమే ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకొంటుందిగానీ, నిర్వహణ సరిగా ఉన్న పాఠశాలలజోలికి ప్రభుత్వం పోదని విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇవాళ్ళి పత్రికల ప్రతినిధులతో అన్నారు. పశ్చిమ గోదావరి, చిత్తూరుజిల్లాలలోని ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం వెంటనే తీసుకొంటుందని మంత్రి చెప్పారు.

తెలంగాణాప్రాంతంలోని కళాశాలలను ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకునే సంగతికి సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ యేడు రెండు కళాశాలలను, వీలైతే మూడు కళాశాలలను తన స్వాధీనంలోకి తీసుకోవాలని ప్రభుత్వం సంకల్పించినదని మంత్రి చెప్పారు. నల్లగొండలోని జాగారుసాగరం కళాశాల సందర్భంలో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిందిగానీ, మిగతా రెండు కళాశాలలుగా ఏయే కళాశాలలను తీసుకోవాలో ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదని అన్నారు. ప్రభుత్వేతర సంస్థల నిర్వహణలోని ఏయే కళాశాలలను తీసుకోవడానికి ఎంతకాలం పడుతుంది అని అడుగగా డబ్బు ఉంటే త్వరలోనే తీసుకుందామని ప్రభుత్వం అనుకుంటోందని మంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "లలితకళల అకాడమిని ఈ యేడు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిని ఏర్పాటుచేసి దానికి సాలుకు రు 50 వేలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అట్లాగే సంగీతనాటక అకాడమిని కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసి ఆ సంస్థకు రు 35 వేలు ఇచ్చింది. ఇక కార్యవిధానాలను ఆ సంస్థలే రూపొందించుకోవాలి."

రాష్ట్రానికి అటలమండలిని ఏర్పాటు చేసేసంగతిని గురించి అడుగగా ఆ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందనీ, బహుశా ఈ యేడు అదికూడా ఏర్పాటు కావచ్చునని మంత్రి అన్నారు.

రెండవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి

ఆంధ్రప్రదేశ్‌లో 970 గ్రామాలకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో 14244 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించటం జరుగుతుందని వివిధరాష్ట్ర ప్రభుత్వాలనుంచి యిటీవల సేకరించిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. 1956 ఏప్రిల్ 10వ తేదీనుంచి 1958 జూలై 31 తేదీలోగా దేశంలోని 6615 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఏర్పాటు పూర్తిఅయాయి. 1058.59లో 2812 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించబడతాయి.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకంకింద మిగతా అన్నిరాష్ట్రాలకంటె మద్రాసు రాష్ట్రంలోనే హెచ్చు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఏర్పాటవుతాయి. మద్రాసురాష్ట్రంలో మొత్తం 5,000 గ్రామాలకు యీ సౌకర్యాలు ఏర్పాటుచేసారు. ద్వితీయ ప్రణాళికాకాలంలో పంజాబు రాష్ట్రంలో 2100 గ్రామాలకు, కేరళలో 1344 గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు.

ఇరరాష్ట్రాల వివరాలు: ఆంధ్రప్రదేశ్ 732 అస్సాం 29, బీహారు 1285, బొంబాయి 700, మధ్యప్రదేశ్ 829, మైసూరు 700 ఒరిస్సా 228, రాజస్థాన్ 118, ఉత్తరప్రదేశ్‌లో 285, జమ్మూకాశ్మీర్ 79, పశ్చిమ బెంగాల్ 265, కేంద్రపాలిత ప్రాంతాలు 872.

ద్వితీయప్రణాళికాకాలంలో 1958 జూలై ఆఖరుకు ఆంధ్రప్రదేశ్‌లో 970 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించటం జరిగింది. ద్వితీయ ప్రణాళికాకాలానికి గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు 85 కోట్ల రూ. లు కేటాయించబడ్డాయి. దేశం మొత్తంమీద విద్యుచ్ఛక్తి పథకాలకు కేటాయించిన మొత్తం 427 కోట్ల రూపాయలు.

అధికాహారోత్పత్తికి చిన్న నీటి వనరులు

విశాఖజిల్లా కలెక్టరు సూచన

పాయకరావుపేట, సెప్టెంబరు 19: విశాఖపట్టణం జిల్లాలో పొదుపయిన భూమి ప్రస్తుతం 8 క్షేత్రముల ఎకరాలే ఉన్నదనీ, మరో 2 లక్షల 85 వేల ఎకరాల భూమిని పొదులోకి తేవటానికి ప్రణాళికలు తయారయ్యాయనీ, చిన్న నీటివనరుల అభివృద్ధికి పూనుకున్నట్లయితే, ఆహారోత్పత్తిని అధికం చెయ్యవచ్చునని జిల్లాకలెక్టరు శ్రీ ఐ. జె. నాయుడు చిన్న ఇక్కడ ఏర్పాటయిన జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సంఘసమావేశానికి అధ్యక్షతవహిస్తూ చెప్పారు.

సమావేశానికి జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు, పబ్లిక్ లెక్టర్లు, అభివృద్ధి కేంద్రాల అధికారులు శాసనసభ్యులు, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

కలెక్టరు తమ ప్రసంగంలో పొదుపు ఉద్యమం ద్వారా ఈ ఏడు జిల్లాలో రు. 60 లక్షలు సేకరించవలసి ఉన్నదనీ ఇందుకు అందరు తోడ్పడాలనీ విజ్ఞప్తి చేశారు. అన్ని విషయాలలోను ఆదర్శప్రాయమైన గ్రామాన్ని మంచిగ్రామ సేవకులను ఎన్నుకు నేందుకు అభివృద్ధి సంఘానికి సహాయంగా శ్రీయుతులు ఎ. చంద్రరావు (వీరవిల్లి) పైల అప్పారావు (పరవాడ) లను ఎన్నుకోవడం జరిగింది.

తదుపరి జరిగిన అభివృద్ధిశాఖోద్యోగుల సమావేశానికి కలెక్టరు అధ్యక్షతవహిస్తూ 1958 ఆగస్టు మాసాంతం వరకు జిల్లాలోని అన్ని అభివృద్ధి కేంద్రాల అధ్యాయన జరిగిన పనులను సమీక్షించారు. ప్రజల సహకారం లేనిదే అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేయటం సాధ్యం కాదని ఆయనచెప్పారు.

అనంతరం జిల్లానీటి పారుదల మండలి సమావేశం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రస్తుతం జిల్లాలో అమలు జరుపుతున్న నీటి పారుదల పథకాలను, అమలు చేయవలసిన పథకాలను వివరించారు.

కలెక్టరు అధ్యక్షతన హరిజన సంక్షేమ, వెనుకబడినజాతుల అభివృద్ధి సలహా సంఘ సమావేశం కూడా జరిగింది.

రాత్రి "భారత్ పర్యోదయ సేవక్" సమావేశం శ్రీ గడ్డం సన్యాసిరావు కాంతి నిలయంలో శ్రీ గొట్రెపాటి బుచ్చి అప్పారావు అధ్యక్షతను ఏర్పాటయింది. జిల్లాకలెక్టరు కూడా హాజరయ్యారు. శ్రీ అప్పారావు పర్యోదయ సిద్ధాంతాలను తెల్పారు.

శ్రీ గోలి శేషయ్యకు తెనాలిలో సన్మానం

తెనాలి, సెప్టెంబరు 16: పురపాలక బాలికోన్నత పాఠశాల ఆవరణలో తెలుగు గ్రంథాలయ సంఘం ఆధ్వర్యాన చిత్రకళా నిధారదుడు శ్రీ గోలి శేషయ్యకు 14వ తేదీన సన్మానం జరిగింది.

సబ్‌జడ్జి శ్రీ కె. సి. పాల్ పథకు అధ్యక్షతవహించారు. గ్రంథాలయ సంఘం తరపున అధ్యక్షులు శ్రీ రెడ్డి బత్తులరామిరెడ్డి శ్రీ శేషయ్యకు సన్మానపత్రం సమర్పించి ఆయన చిత్రకళాసౌపుణ్యాన్ని ప్రశంసించారు. శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, సాహిత్యాన్ని కళలను ఆధారంగా చేసుకుని జీవించేవారు పట్టణంలో చాలామంది ఉన్నారనీ, వారందరినీ కూడా సన్మానించాలనీ సలహా చెప్పారు. డా॥ జి. వి. కృష్ణారావు శ్రీ శేషయ్య చిత్రకళావిశిష్టతను వివరించారు. పురపాలకసంఘ ప్రత్యేకాధికారి శ్రీ పి. నాగభూషణం నాయుడు, శ్రీయుతులు జి. వెంకటేశ్వరరావు, యిడ్లపల్లి కోటయ్య, మల్లాది గౌరీనాథశాస్త్రి మొదలైనవారు శ్రీ శేషయ్య చిత్రకళా నైపుణ్యాన్ని శ్లాఘించారు.

ఉద్యోగుల నిజాయితీ: మంత్రి విజ్ఞప్తి

నర్సరావుపేట, సెప్టెంబరు 19:— మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిన్న పగటిపూటలో నాగార్జునసాగర్ కాల్వకాలనీ, పి. డబ్ల్యు. డి. సిబ్బంది క్లబ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ప్రజల కష్టసుఖాలు విచారిస్తూ నిజాయితీతో బాధ్యతలు నిర్వర్తించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. కాల్వ నిర్మాణంలో మార్పుల మూలంగా ఖర్చులో రు. 80 లక్షలు కలిసివచ్చిందని తెలిపారు. గ్రామ పంచాయతీ సమ్మానపత్రం సమర్పించింది.

చీఫ్ ఇంజనీరు శ్రీ కె. వి. నరసింహారావు అధ్యక్షతవహించారు. శ్రీ వి. సూర్యనారాయణ స్వాగతమిచ్చారు. తిక్ ప్రాతిపదిక విద్యాలయ బాల బాలికలు నృత్యం, సంగీత, ప్రదర్శనలు చేశారు.

జపాన్‌కు బోధివృక్షాల బహూకరణ

బోధ్‌గయ, సెప్టెంబరు 22: రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ తన పర్యటనలో జపాన్‌కు ఆరు బోధి వృక్షాలను బహూకరిస్తారని తెలుస్తోంది. మొక్కలను ఇక్కడనుండి న్యూఢిల్లీకి పంపారు.

ఆకాశవాణి

శుక్రవారం, సెప్టెంబరు 26

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తెలుగువార్తలు 7-15 జె. ఆంజనేయులు: వీణ 8 ఆం. వా 8-15 హిందీ వా 8-30 హిందూస్తానీ సంగీత పాఠం 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ)

మ॥ 12-30 గీత్ 1 స్త్రీసంపాదన (ఉర్దూ) 1.45 విరామ సంగీతం 1-50 తెలుగు వా 2 వేణువు 2-10 ఉ. వా. 2-20 వయోలిన్ 2.30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7 తెలుగు వా 7-15 ఈద్ - ఇమిలాద్ ప్రాముఖ్యం: ప్రసంగం 7-30 అంబలి పుళ్లై సోదరులు: నాదస్వరం (తిరుచ్చి నుంచి రిలే) 9 ఆం. వా 9-15 ఉ. వా 9-30 గీతావళి 9-50 గాంధీ దర్శ 10 ఉర్దూ ప్రసంగం 10-15 సితార్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6.50 (ఎ) వలె 8-15 వయోలిన్ 8-30 (ఎ) వలె

(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 1 ఆర్. కె. సూర్యనారాయణ: వీణ 1-50 (ఎ) వలె 2.10 గాత్ర సంగీతం 2-20 వాతావరణ సూచన

(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 9-15 పి. నాగరాజ రావు: వేణువు 9-30 (ఎ) వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని. 7 తె. వా., 7-15 టి. సిహెచ్. కృష్ణమూచారి: వయోలిన్, 7-40 గాంధీదర్శ, 8 ఆం. వా., 8-15 హిం. వా.

మ॥ 1 ఆకాశవాణి రికార్డులు, 1-30 వాద్యసంగీత్, 1-40 హిం. వా., 1-50 తె. వా., వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7. తె. వా., 7-15 ఈద్ - ఇమిలాద్ ప్రాముఖ్యం: ప్రసంగం 7-30 అంబలిపుళై సోదరులు: నాదస్వరం (తిరుచ్చినుంచి రిలే), 9 ఆం. వా., 9-15 పాతబాటలు: నాటిక, 9-30 గీతావళి (హైదరాబాదు నుంచి రిలే), 9-15 టి. సిహెచ్. కృష్ణమూచారి: వయోలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(819.1 మీటర్లు)

ఉ॥ 7 ఆధిప్పాడల్ గళ్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తి. వా. 7-30 ఎం. ఎస్. ఆర్. వి. సుబ్రహ్మణ్యం (తిరుచ్చినుంచి రిలే)

మ॥ 1 నూదర్ నిగప్పి (తమిళం) 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గానవహిని 2 తె. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 పాట్టుపాడల్ పయిర్చి 5-45 గాంధీదర్శ (తమిళం) 6 భజన్ 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6-15 ఈద్ ఇమిలాద్ ప్రసంగం (తమిళం) 6-25 భక్తిగీతావళి (తిరుచ్చినుంచి రిలే) 6 30 ఎస్. రంగనాయకి: వీణ 6-50 ఎ. డి. ఇందిర 7-15 తి. వా. 7-30 అంబలిపుళై సోదరులు: నాదస్వరం (తిరుచ్చినుంచి రిలే) 9 ఆకాశవాణి రికార్డులు, 9-15 ఆకాశవాణి వాద్యబృందం 9-30 సుగమ్ సంగీత్ 9-50 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 7 తె. వా. 7-15 వాద్యసంగీతం 7-30 ఎ వలెర ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 ప్రసారసమాప్తి. 1 గీతమాలిక 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 ఆకాశవాణి రికార్డులు 2-10 వాతావరణ సూచన.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ప్రాంతీయ వా.(తమిళం) 6-15 గ్రామస్థుల కార్యక్రమం (తమిళం) 7-15 ఈద్ - ఇమిలాద్ ప్రాముఖ్యం- ప్రసంగం 7-30 ఎ వలె 9 ఆం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం 9-25 విరామ సంగీతం 9-30 తమిళ కార్యక్రమం (తిరుచ్చినుంచి రిలే) 9-40 డి. వినుల 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు మార్కెటు

వెండి బంగారం ధరలు

మద్రాసు, సెప్టెంబరు 24:

సవరను (చిల్లరధర)	రు. 78.00
పేటా బంగారం (తులం)	109 12
యూపా బంగారం	రు. 107 12
వెండి దిమ్మెలు రెడి (100తు.)	190 00
వెండి చిల్లరధర (తులం)	1-94

వేరుసెనగగింజలు
(500 పౌనుల బాగు వి 1 కి)
మద్రాసు గిడంగివద్ద చిల్లరగా
ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ.
రెడీ రూ 870-00
(బాగువి 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాల పన్నుతో సహా)

వేరుసెనగపప్పు
(531 పౌనుల బాగువి 1-కి)
(ఎండ్రకొలపు వేరుసెనగ పంట)
రు. 200

క్రీడారంగం:

ఉస్మానియా జట్టు గెలుపు

అంతర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, సెప్టెంబరు 24: అంతర విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ టూర్నమెంటు దక్షిణమండలం పోటీలు నిన్న ఇక్కడి లయోలా కళాశాల మైదానంలో ప్రారంభమైనవి. మొదటి పోటీలో ఉస్మానియాజట్టు ఒక్క గోలుతో కేరళజట్టును ఓడించాడు.

ఆట ఆఖరయ్యే నిమిషంలో కేరళ గోలుకు 25 గజాల దూరం నుంచి ఉస్మానియాకు 'ఫ్రీకిక్' ఇచ్చారు. లెఫ్ట్ ఇన్ బంతి తన్నారు. కేరళ గోల్ కీపర్ రాజగోపాల్ దానిని అందుకొని ఉంచేశారు. అంతలో మరొక కేరళ ఆటగాడు అడ్డురాగా బంతి ఆతనికి తగిలి గోలులోదూరినది. ఉస్మానియాకు విజయం లభించినది.

ఉస్మానియాజట్టు నిన్న కలసికట్టుగా ఆడాడు. ద్వితీయార్థంలో ఎదిరి గోలుమీదచాలాదాడులు సాగించారు. గోలుచేయడానికి అవకాశాలూ లభించినవి. తిరి గోలుచేయకొన్న తరువాత బంతితిన్నడంలో ఆలస్యం చేయడం యూలంగా ఆ అవకాశాలు వినియోగించుకొనలేక పోయారు. మొత్తంమీద ఆట ఆసంతృప్తికరంగా ఉన్నది. ఎదిరి పక్షంకన్న బాగా ఆడిన ఉస్మానియా జట్టు గెలుపొందడం తగిఉన్నది.

జట్టు: ఉస్మానియా - అహ్మద్; మతాథత్, కిషన్ రాజ్, అబుల్ హసన్; శామ్‌రాజ్. హాకీం; ఆన్సార్, కమల్, మొహసిన్, హామీద్, పాండూ.

కేరళ: రాజగోపాల్; రాజన్, రాధాకృష్ణన్; భాస్కరన్ నాయర్, శేషున్ని, శాబీ చంద్రన్; దామోదరన్, సుచేమన్, జార్జిఎడ్విన్, షాన్ అలీ.

ఇంటిగ్రకి కోచ్ ఫాక్టరీ గెలుపు

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గతిసాయంకాలం పెరంబూరు ఇంటిగ్రల్ కోచ్ ఫాక్టరి జట్టు 6-1 గోల్సుతో మద్రాసుసిటీ పోలీసుజట్టును ఓడించారు. మొదటి రాండులో ఈజట్లకు పోటీ జరగడం ఇది రెండవసారి. నిన్నటి ఆటలో ఫాక్టరి జట్టు తరపున థామస్ వరుసగా నాలుగుగోల్లు, శివా, శ్రీనివాసన్ చెరొకగోలు చేశారు. పోలీసు తరపున పాండ్యారాజ్ ఒక గోలు చేశారు.

నిన్న కోలార్ జాతీయ ఫుట్‌బాల్ క్లబ్ జట్టుకు, రాయపేట యునైటెడ్ క్లబ్ జట్టుకు జరిగిన రెండవపోటీ డ్రా అయినది. ఉభయపక్షాలు గోలుచేశారు. కోలార్ తరపున పెదుమాల్, రాయపేట తరపున సుందరరాజ్ గోలు చేశారు.

గ్రీక్ మెమోరియల్ కప్

కలకత్తా, సెప్టెంబరు 23: ఐ. ఎఫ్. ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ టూర్నమెంటు సెమిఫైనల్ రాండులో విరిగిపోయిన జట్లకు పోటీజరిపి, గెలుపొందిన వారికి బహూకరించే గ్రీన్ మెమోరియల్ కప్ ఈ ఏడాది మహమ్మడన్ స్పోర్టింగుకు లభించినది. ఈ పోటీ నేడు జరుగవలసి ఉన్నది. కాని రెండవజట్టు - ఆంధ్ర పోలీసు గతిసాయంకాలమే కలకత్తా నుంచి జనతాఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదుకు వెళ్ళారు.

టేబుల్ టెన్నిస్ శిక్షణతరగతులు

గుంటూరు, సెప్టెంబరు 21: అఖిల భారత టేబుల్ టెన్నిస్ శిక్షకుడు శ్రీ రణవీర్ భండారి గతి సాయంకాలం ఇక్కడి ఎల్. వి. ఆర్. అండ్ సన్స్ కళాశాలలో టేబుల్ టెన్నిస్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. శ్రీ భండారి ఆంధ్రలో టేబుల్ టెన్నిస్ ఆట స్థాయి పెంపొందించడానికి అరువారాల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. 16 సంవత్సరాలలోపు వయస్కులగిన బాలురకు, రాష్ట్ర ఆటగాళ్ళకు, ప్రతిభావంతులుఅయిన యువకులకు శిక్షణగరపడానికి ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. అప్పుడే 14 మంది ఈ తరగతులలో చేరారు. (స్వ. వి.)

కిబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 41-00
ఆకోస్	రూ 40.00
రాజా	రూ 40.00

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

సీరుపూరు	330-00

చక్కెర

(2 కం)

సామల్‌కోట	106 50
ఉయ్యూరు	105.44

న్యూయార్క్ దూది

డిశెంబరు వాయిదా ధరలు

న్యూయార్క్, సెప్టెంబరు 23: న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడీవిధంగా ఉన్నవి.

నేటి ప్రారంభి ధర	36.18
ముగింపు ధర	36.18

కరాచీలో 144-వ సెక్షన్ అమలు

జనసమూహంపై బాష్పవాయు ప్రయోగం

కరాచీ, సెప్టెంబరు 23: లాహోరు నుంచి వస్తున్న ముసిలీగ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ కయూంఖాన్ ప్రభృతులకు స్వాగతం చెప్పటానికి ఈమధ్యాహ్నం రైల్వేస్టేషనువద్ద చేరిన పదివేల పైచిలుకు జనసమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పాల్లామెంటులో లీగు సభ్యుడు శ్రీ యూసఫ్ హరూన్, పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ జస్. హెచ్. లారీ స్పృహతప్పి పడిపోగా వారిని స్టేషన్లోకి తీసుకువెళ్లి, తెలివిరాగానే వారిని వారి ఇళ్ళకు చేర్చారు.

నెదుదయం ఈ నగరంలో 144-వ సెక్షన్ ప్రకారం ఎక్కడా ఐదుగురు అంతకుమించి గుమిగూడకూడదనీ, ఊరేగింపులు జరపరాదనీ నిషేధించారు. ఆ నిషేధాజ్ఞను ఉల్లంఘించి ఈ జన సమూహం అక్కడ చేరినందున వారిని చెదరగొట్టటం జరిగింది. నిషేధాజ్ఞను ఎందుకు అమలుచేసింది అధికారులు తెలపలేదు. కాని, రాజకీయపక్షాలకు 'యూనిఫారాలు' ధరించే స్వచ్ఛంద దళాలు ఉండరాదనే ఉత్తరువును ఉల్లంఘించుతానని లీగు ప్రకటించినందువల్ల, అట్టిసందర్భంలో ఏర్పడే పరిస్థితిని ఎదుర్కొనటానికే ఈనిషేధాజ్ఞను ముందు జాగ్రత్తగా అమలుజరపారని అనుకొంటున్నారు. స్వచ్ఛంద దళాలపై నిషేధాజ్ఞ ప్రతిరోధించేందుకు ఏమిచేయాలో ఆలోచించటానికి ముస్లింలీగు కార్యవర్గ అత్యవసర సమావేశం రేపుజరపటానికి నిశ్చయించారు. అందులో పాల్గొనటానికి శ్రీ కయూంఖాన్ ప్రభృతులు వస్తున్నారు.

ప్రధాని నూన్ ప్రకటన

రాజకీయ పక్షాలకు 'యూనిఫారాలు' ధరించే స్వచ్ఛంద దళాలు ఉండరాదని ఎందుకు నిషేధించింది వివరించుతూ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ నేడొక ప్రకటన చేశారు. ఇప్పటి వరకూ ఇటువంటి దళాన్ని ఏర్పరచి, దానికి ఉక్కు టోపీలూ, తుపాకులూ కూడా సమకూర్చి సైనికుల కిచ్చేమాదిరి శిక్షణ ఇస్తున్నది ముస్లింలీగు ఒక్కటే నని, స్థానికులున్న రాజకీయ పక్షాలూ వ్యక్తులూ అంతా ఇటువంటి దళాలను ఏర్పాటు చేసుకొంటే, వారి వారికి వుండే పరస్పర వైరుధ్యాలు అశాంతికి దారితీసే ప్రమాదం కలదనీ, ఎన్నికలప్పుడు శాంతియుతంగా పోలింగు జరిగే సావకాశం లేకుండా పోగలదనీ అందుకనే ఆర్డినెన్సు ద్వారా ఈ దళాలను నిషేధించటమైనదనీ ఆయన అన్నారు. ఈ నిషేధం ఇప్పటికే అమలులో వుంది. శ్రీ కయూంఖాన్ వెనక పరిమాద్దు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఏర్పరచిన ఎర్ర చొక్కాల దళాన్ని నిషేధించి వున్నప్పటికీ కూడా శ్రీ నూన్

కేరళ బియ్యం కొనుగోలు విచారణ

శ్రీ పి. సూర్యనారాయణ దరఖాస్తు

ఎర్నాకులం, సెప్టెంబరు 22: గత ఆగస్టు, సెప్టెంబరు నెలలో కేరళ ప్రభుత్వం ఆంధ్రలో ఖరీదు చేసిన బియ్యం వ్యవహారం గూర్చి విచారణ జరుపుతున్న జ్యా॥ పి. టి. రాజు న్యాయర్ బియ్యం సరఫరాచేసిన టి. శ్రీరాములు పి. సూర్యనారాయణ కంపెనీ భాగస్వామి శ్రీ పి. సూర్యనారాయణ పెట్టుకున్న అర్జీని దాఖలు చేసుకున్నారు.

విచారణసంఘం నుందు సాక్ష్యంలో కంపెనీపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినందున కంపెనీ ప్రతిష్ఠను కాపాడుకోవటానికి తమని పార్టీగా చేర్చి న్యాయవాది ద్వారా వాదించుకొనుటకు అవకాశం ఇప్పించాలని ఆ దరఖాస్తులో శ్రీ సూర్యనారాయణ కోరారు. అంతేగాక బజారు ధర రు. 84-8-0లు వుండగా 87లు పెట్టి కొన్నారనీ, అన్యాయంగా కంపెనీ చాలా లాభం గణించినటు నిరూపించే నిమిత్తం కాంగ్రెసు కాసన సభ్యుడు అల్లా చెప్పాడని కూడా శ్రీ సూర్యనారాయణ దరఖాస్తులో చెప్పారు.

కేరళ కమ్యూనిస్టు పార్టీకి వారి కార్యదర్శి శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ పరంగా 50వేల రూపాయలు లంచం ఇచ్చారనే ఆరోపణను ఖండించి ఈ విచారణ ప్రారంభమైన తరువాతనే గోవిందన్ నాయర్ పేరు వింటున్నామని కూడా శ్రీ సూర్యనారాయణ తెలియజేశారు.

అక్రమంగా లాభం గణించేందుకు ముఖ్యవర్తులు బయిస్తారు. వెల పరపు పెరిగిందనుటనే ఆరోపణను సమాధానంగా ఒప్పందంలో నిర్ణయించిన రేటుకాలం తప్ప ఇతర లాభం ఏమీ లేదని కూడా శ్రీ సూర్యనారాయణ దరఖాస్తులో చెప్పారు.

విచారణ సంఘం ఇవ్వాళ ఆంధ్రలో బియ్యం వ్యాపారం చేసే ఇద్దరు కమిషన్ ఏజంట్లు శ్రీ కె. ఆర్. సభాపతి నాడార్, సర్కా అప్పారావులను విచారించారు.

బోధనాకళాశాలల్లో సమ్మె

కేరళ సచివాలయం ముందు సత్యాగ్రహం

త్రివేంద్రం, సెప్టెంబరు 22: పదకొండు బోధనాకళాశాలల నుండి 16 మంది ఉపాధ్యాయ విద్యార్థులు సచివాలయం ముందు సత్యాగ్రహం ప్రారంభించటంతో 18 బోధనా కళాశాలలలో గత బుధవారం ప్రారంభమైన సమ్మె కొత్తదనం పొందింది. మిగిలిన రెండు కళాశాలల్లో ఉపాధ్యాయిని విద్యార్థులు సత్యాగ్రహంలో పాల్గొనుటకు త్వరలో రాజధానికి రానున్నారనీ, సత్యాగ్రహం సాయంత్రం 5 గంటల వరకు జరుగుతూ వుంటుందనీ విద్యార్థుల ప్రతినిధి చెప్పారు.

శిక్షణ పొందే సమయంలో ప్రస్తుతము ఇస్తున్న రు 50 లకూడా తమకివ్వటం, భత్యాలను అలవెన్సుగా ఇప్పించాలనీ, ట్రయినింగ్‌ను నిర్బంధం చేయకూడదనీ, ట్రయినింగ్ పొందని ఉపాధ్యాయులకు, ట్రయినింగ్ అయిన ఉపాధ్యాయులకు ఇచ్చేటంత ఇవ్వాలని కోరుతూ ఉపాధ్యాయ విద్యార్థులు సమ్మెను ప్రారంభించారు. తమ కోర్కెలను అంగీకరించకపోతే గురువారము నుండి నిరాహారదీక్ష పూనాలని కార్యాచరణ నుండలి నిర్ణయించారు.

స్త్రీలకు ప్రత్యేక హిందీ తరగతులు

మద్రాసు, సెప్టెంబరు 28: ఈ నెల 26 తేదీనుండి త్యాగరాయనగరంలో దక్షిణభారత హిందీ ప్రచారసభ పాయంత్రం ప్రతిరోజూ స్త్రీభాష, ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తారని దక్షిణ భారత హిందీ ప్రచారసభ శిక్షణమంత్రి శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి వ్రాస్తున్నారు. ముఖ్యముగాని, హిందీతో ఎస్. ఎస్. ఎల్. సి. గాని పాసయిన స్త్రీలను మాత్రం ఈ తరగతులలో చేర్చుకుంటారు. కావలసినవారు హిందీ ప్రచారక సహిళా విద్యాలయం ప్రధానోపాధ్యాయులకు వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చును.

హిందీ పట్టప్రదానోత్సవం

మద్రాసు, సెప్టెంబరు 28:— దక్షిణభారత హిందీ ప్రచారసభ 1957 ఆగస్టు, 1958 ఫిబ్రవరి నెలల్లో జరిపిన పరీక్షలలో, ప్రవీణ పరీక్షలలో పుతీర్ణులైన వారికి పట్టప్రదానోత్సవం సెప్టెంబరులో బదులు అక్టోబరులో జరుగుతుందని పరీక్షాధికారి శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి తెలియజేశారు.

భార్యను చంపిన తరువాత ఆత్మహత్య

త్రికాకుళం, సెప్టెంబరు 21: శ్రీ చేరి సంజీవరావు అనే అతను తన భార్యను కత్తితో పొడిచి చంపి తరువాత ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. వయస్సు నాలుగేళ్ళు, రెండేండ్లు. ఈ దారుణ సంఘటన 18 న జరిగింది. రెండు కేసులు రక్తపుమడుగులో పడివున్నాయి. పోలీసు దర్యాప్తు సాగుతోంది.

కేరళలో భారత సేవక్ సమాజ్

శ్రీ బాపినీడు చర్చలు

త్రివేంద్రం, సెప్టెంబరు 28: కేరళ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా త్రివేంద్రం త్రిచూర్ కాలికట్‌లలో మూడు సంక్షేమ విస్తరణ పథకాలను రెండు ప్రజా సహకార మండలాలను భారత్ సేవక్ సమాజం ఏర్పాటు చేస్తారని సమాజం సంచాలకుడు శ్రీ మాగంటి బాపినీడు చెప్పారు.

శ్రీ బాపినీడు ఈనెల 14 తేదీనుండి 19 వరకు కేరళ రాష్ట్రంలో పర్యటించారు. త్రివేంద్రంలో గవర్నరు శ్రీ రామకృష్ణరావు అతిథిగా వుండి సమాజం నూతన కార్యక్రమాలను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాణుపిళ్ళై, ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. ఇ. ఎస్. రాఘవాచారితో చర్చించి నగరంలోని వివిధ సాంఘిక సేవా సంస్థలను చూచారు.

ఒక కార్యక్రమాన్ని రెండు సంస్థలు నిర్వహించకుండా అందరూ కలిసి ఆలోచించి ఒక జాతీయ కార్యక్రమాన్ని తయారు చేయాలని శ్రీ బాపినీడు సలహా ఇచ్చారు.

భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తల సభలో మాట్లాడుతూ కొన్ని ప్రధాన పట్టణాలలో హరిజనులకు విరికి జనము రాత్రివేళ తలదాచుకొనుటకు ఆశ్రయాలను సమాజం ఏర్పాటు చేయదలచారని అన్నారు.

17 వ తేదీన కొట్టరకారవద్ద జరిగిన వ్యవసాయ విస్తరణ శిక్షణాశిబిర ప్రారంభోత్సవంలో శ్రీ బాపినీడు పాలొన్నారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ దేశీయ సంస్కృతి ప్రాధాన్యమును వివరించి ఆహారోత్పత్తి యువకులను సమీకరించుటకు భారత్ సేవక్ సమాజం తీసుకొనబోవు కార్యక్రమం ప్రారంభించగలదని చెప్పారు.

శ్రీ బాపినీడు 18 వ తేదీన వరదలలో ప్రజా సహకార కేంద్రమును సందర్శించి మీనాడులో పరిహరంగనభలో ఉపన్యసిస్తూ దేశాన్ని స్వయం సమృద్ధం చేయటంలో గ్రామస్థుల ప్రముఖ పాత్రను వివరించారు.

రాజ్ భవనంవద్ద 19 వ తేదీన కేరళ ప్రధాన ఇంజినీరు, సమాజానికి గౌరవ సలహాదారుగా వుంటున్న హైదరాబాదు మాజీ ప్రధాన ఇంజినీరు ప్రాంతీయ సహకార సంచాలకుడు శ్రీ కేశవన్ నాయర్ కలుసుకొని ప్రాజక్టులలో పనిని భారత్ సేవక్ సమాజం ద్వారా నిర్వహించటం గూర్చి చర్చించారు. హైదరాబాదులో జరిగే సమాజానికి అవకాశం ఇవ్వవలసిందిగా ప్రధాన ఇంజినీరును శ్రీ బాపినీడు కోరారు. అయన అందుకు అంగీకరించారు. శ్రీ బాపినీడు ఇర్కడనుండి తంజావూరు వెళ్ళారు.

ఉపాధ్యాయినులకు గృహవసతి

మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, సెప్టెంబరు 22:— ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయినులకు గృహవసతి ఏర్పాటుకు ఒక పథకం తయారు అవుతున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇవ్వాళ శాసనసభకు చెప్పారు.

మొదట్లో ఈ పథకం ఉపాధ్యాయినులకు పరిమితం అయివుంటుందనీ వారిని ఉపాధ్యాయులకు కూడా విస్తరింపజేసే విషయం ఉత్తరోత్తరా ఆలోచిస్తారని అయన అన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ సమితి వార్షికోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమితి వార్షికోత్సవం 1958 వ సంవత్సరములో నిజామాబాదులో జరుగుతుంది. ఇవ్వాళ శ్రీయుతులు ఇ. మధుసూదనరావు, టి. పి. రావు, ఎస్. హెచ్. రెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ హనుమంతయ్య కలిసి సమావేశమై ప్రారంభించదలచినదిగా కోరారు. అక్టోబరు రెండవవారంలో ఇర్కడికి వచ్చి నప్పుడు శ్రీ కలీర్ ఉపాధ్యాయ సమితి మహాసభకు స్థల కాల నిర్ణయం జరుగుతుంది.

అధ్యాపకుల సంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 22: ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధికారులుగా ఈ క్రిందివారు ఎన్నికయినట్లు, సెప్టెంబరు 20వ ఓటరు లెక్కించి రిటర్నింగు ఉద్యోగి, శ్రీ వి. ఎస్. రావు ప్రకటించారు. రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శులు: శ్రీయుతులు వి. సుబ్బారావు, జి. ఎస్. జోకారి. జి. రాములు.

సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు బాలమనరావు, వి. లక్ష్మణరావు, కరీంనగర్-కార్యదర్శి-శ్రీ వి. కృష్ణమాచారి.

హైదరాబాదు నగరం-సంయుక్త కార్యదర్శి-శ్రీ ఎం. వరసింహం.

కోశాధికారి - శ్రీ క్యాసుండర్ జోషి.

మెదక్ - అధ్యక్షుడు - శ్రీ వి. టి. బాలరెడ్డి.

నల్గొండ-నమస్తీ కార్యదర్శి - శ్రీ ఎస్. శంకరయ్య.

దేశంలో నియంత్రుత్వం ఏర్పడే ప్రమాదం

శ్రీజై ప్రకాశ్ నారాయణ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: అధికారంకోసం రాజకీయ పక్షాల పెనుగులాటను కొనసాగ నిచ్చేటట్లయితే దేశంలో నియంత్రుత్వం ఏర్పడే ప్రమాదమున్నదని శ్రీ జైప్రకాశ్ నారాయణ్ అన్నారు.

అధికార వ్యామోహం, అనీతిబద్ధ ఏర్పడుతున్న అహాయకరమైన పరిస్థితిని నివారించాలంటే ప్రజలు సర్వోదయ సిద్ధాంతాలను ఆమోదించటానికి ప్రయత్నించటం అవసరమనీ, అందరూ ఈ విషయాన్ని గట్టిగా ఆలోచించాలనీ ఆయన అన్నారు.

శ్రీ జైప్రకాశ్ నేడిక్కడ ఒక సభలో ఉపన్యసిస్తూ, సామ్యవాద సమాజం అంటే తమ ఉద్దేశం ఏమిటో, ఆర్థిక రాజకీయరంగాలలో వికేంద్రీకరణం అంటే తమ అభిప్రాయాలేమిటో వివరించారు.

విదేశాలలో తమ పర్యటనానుభవాలను వివరించుతూ ఆయన ఇట్లా అన్నారు: యూరోపు వాయవ్య ప్రాంతంలోని దేశాలు పారిశ్రామికంగా, యాంత్రికంగా ఎంతో అభివృద్ధి చెందినా అక్కడి వారు ఆధ్యాత్మిక విలువలకోల్పోయారు. ఆ ప్రజలు యాంత్రికంకంటే ఏమీ అధికులు కారు. పరిశ్రమలకు ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని వర్తింపచేయటం గురించి కొద్దిమంది భూపతులు సేవా ఒప్పించగలిగాను. ఈ కొద్ది మంది సామ్యవాద భావకుల ప్రభావం ప్రస్తుతం అంత గమనార్హమైనదికాకపోవచ్చు. కాని అది విపరీతంగా వ్యాప్తియే కాలంకూడా రావచ్చు.

పోలెండును గురించి మాట్లాడుతూ శ్రీ జైప్రకాశ్ ఆదికవి కాయకులు 'ముందుకుపోతే సుయ్యి, వెనక్కు పోతే గోయ్యి' అనే పరిస్థితిలోవున్నారనీ, వారంటే తమకెంతో జాలుభూతి వున్నదనీ అన్నారు.

యుగోస్లావియా గురించి మాట్లాడుతూ, అక్కడ పరోదయ భావాలు కొన్ని ఆచరణలో చూశారనీ, ఆదేశం వెళ్ళటంవల్ల తాను నిజంగా ప్రయోజనం పొందారనీ అన్నారు.

మనదేశానికి పార్లమెంటరీ డెమొక్రసీ తగదనీ, ఈ పరిస్థితినుంచి బయటపడటానికి మార్గంకనుగొనాలనీ అన్నారు. కార్మికులకుయాజమాన్యంలో పాలు కల్పించటం కనీసం కలిగించటంకూడాలనీ, ఆయన పరిశ్రమలను నిర్వహించే బాధ్యతే పూర్తిగా కార్మికులకే వుండాలని తమ అభిప్రాయమని అన్నారు.

శ్రీ జైప్రకాశ్ నేడు, యుగోస్లావియాలో తమ అనుభవాలగురించి, తేలికైన ఒక ప్రకటనచేస్తూ, ఆదేశంలో కమ్యూనిస్టులు మార్క్సు సిద్ధాంతాలను రక్షణకంటే కూడా విజయవంతంగా, విద్యాపరంగా ఆదరణలో పెట్ట ప్రయత్నిస్తున్నారన్నారు. రష్యా, చైనాలయందుకాకుండా యుగోస్లావియాను దృష్టిపెట్టటానికి ఇదొక కారణం అయివుండవచ్చునని కూడా అన్నారు.

భారతదేశపు విదేశ వ్యాపారం

చైనానుంచి పోటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: నూలు వస్త్రాలు, పేపరుకన్నూలు, చిన్నరకం యింజనీరింగు సరుకులు, బొగ్గు-వీటిలో భారతదేశం పాగిస్తున్న విదేశవ్యాపారం చెవాడిపోవు పోటీల దెబ్బతింది.

ఈవాళ లోక్ సభలో డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ అడిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పారిశ్రామికశాఖ ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర సమాధానమిచ్చారు.

భారతదేశపు విదేశ వ్యాపారానికి ఎంతవరకూ దెబ్బతగిలిందో నిక్కచ్చిగా చెప్పడం అప్పుడే సాధ్యపడదని కూడా శ్రీ సతీశ్ చంద్ర అన్నారు.

ఈ ఏడాదికి ఎగుమతి వ్యాపారానికి లక్ష్యం నిర్ణయించలేదనీ, యీ నిర్ణయించడం సాధ్యంకాదనీ కేంద్ర వాణిజ్య మంత్రి, శ్రీ నిత్యానందకనుంగో యీవాళ లోక్ సభలో శ్రీ త్యాగి అడిగిన ప్రశ్నకు జవాబుచెప్పారు.

అయితే, ఎగుమతి వ్యాపారంవల్ల వచ్చే ఆదాయం తగకుండా చూసేందుకుగాను ప్రభుత్వం ఎగుమతి వ్యాపారులకు కాయకిలకులా సహాయపడుతోందనీ, విదేశవ్యాపారంవల్ల వచ్చే ఆర్థిక గరిష్ఠపరిమితిని అందుకు సేందుకు వీలైనన్ని చర్యలూ తీసుకుంటోందనీకూడా శ్రీ కనుంగో చెప్పారు.

కలకత్తా ట్రాంకార్మిక సమ్మె విరమణ

కలకత్తా, సెప్టెంబరు 22: ఇర్కడ పాఠశాలలలో 42 రోజులనుండి జరుగుతున్న పదివేలమంది ట్రాంవే కార్మికుల సమ్మె ఇవ్వాళ ముగిసింది.

శ్రీ॥ శ్రీ గుంట్కా అప్పల నరసింహులు

త్రికాకుళం, సెప్టెంబరు 22: మూడు పాఠశాలలో హైస్కూలు కట్టించిన శ్రీ గుంట్కా అప్పల నరసింహులు సెప్టెంబరు 12 వ తేదీన విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పటల్ లో స్వర్గస్థులయినారు. హైస్కూలులో శ్రీజల్లేపల్లి హరిశర్మాయ కులు అధ్యక్షతన సంతాపసభ జరిగింది.

సభ్యుల అభిప్రాయాలకు అపార్థాల కల్పన

లోక్ సభలో శ్రీ కృపలాని ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: ఆచార్య కృపాలానీ నేడు లోక్ సభలో సభాపతి నుద్దేశించి కొన్ని ప్రశ్నలు వేశారు.

(1) ఈ సభలో సభ్యులు మాటాడేటప్పుడు వారు సభాపతినీ, సభనుద్దేశించే మాటాడుతున్నట్లా లేక యీ ఉద్దేశాన్ని వుద్దేశించా?

(2) ఒక సభ్యుడు అనని దానిని అన్నట్లుగా ఇతర సభ్యులు గానీ, సభాపతిగానీ అన్నప్పుడు వారిని పరిదిదేహక్కు, ఆ సభ్యునికి ఉన్నదా? లేదా? అవిధంగా అపార్థం కలిగించటం గురించి వాద ప్రతివాదాలకు తావు వుందా?

సభలో నిన్న తమకూ సభాపతికీ జరిగిన వాగ్వాదాన్ని పురస్కరించుకొని ఆచార్య కృపలానీ ఈ ప్రశ్నలు వేశారు.

తర్వాత ఆయన నిన్నటి సంఘటనను గుర్తుకు తెస్తూ ఇట్లా అన్నారు: కేరళ మీద ఆయన ప్రతిపాదించదలిచిన తీర్మానంమీద డాక్టర్ మీనాన్‌ను మాట్లాడనివ్వకపోవటం, ప్రజలలో, కమ్యూనిస్టువారి పెదిరింపులకు లొంగిపోయారా అనే భావం కలిగివుందని నేను పదే పదే చెప్పాను. జేకేయాంగముంత్రి సవ్యుతాలుగా, ప్రభుత్వమూ కమ్యూనిస్టులూ గూడు పుఠాణీ చేస్తున్నారని నేనన్నట్లుగా, అన్నప్పుడు మళ్ళీ నేను ఈ సంగతిని చెప్పాను. నేనన్నది, మనం ఖచ్చితంగా వుండటమేకాక ఖచ్చితంగా వున్నట్లు ప్రజలకు కనపడాలనే నని కూడా అప్పుడే చెప్పాను. అయ్యా, అప్పుడు కమ్యూనిస్టులు పెదిరింపులకు మీరు భయపడి మీరూరని నేను అన్నానని మీరు అన్నారు. నేను అట్లా అనలేదని చెప్పాను. నేను అన్నది మీరు ఖచ్చితంగా వుండటమేకాక, ఖచ్చితంగా వున్నట్లు కనిపించాలని, కాకపోతే మీమీద మాట్లాడవద్దని ప్రజలలో చాలా దురభిప్రాయం కలిగిస్తుందనీ మాత్రమేనని చెప్పాను.

అటూ చెప్పే కూడికలదని నేనను కొంటున్నాను. కాని నేను చెప్పినదంతా యథేచ్ఛ వినకుండా మీరు, నన్ను సభనుంచి బయటపంపేసారు. నన్ను సభనుంచి బయటపంపేసారు. నేను మాట్లాడే టప్పుడు కమ్యూనిస్టు సభ్యులు అడ్డం వచ్చి, కేకలు వేసి..... (వాక్యం పూర్తి కాకపోయింది) నేనెప్పుడూ కేకలు పెట్టను. కమ్యూనిస్టు సభ్యులు మాట్లాడేటప్పుడు నేను అడ్డం రాను. నిజానికి నేను ప్రశ్నలు వేయకుండా నా పెద్దదిచేయను. ఒక పార్టీ పాయకుడుగా నేను చాలా బాధ్యతగా నడుచుకొంటున్నానని అనుకొంటున్నాను. మమ్మల్ని ఇలా చూసేటటయితే ఈ సభలో వాక్స్వాతంత్ర్యానికి ఆపద కలిగిందని అనాలి. ఒక సభ్యుడు ప్రసంగవ్యాసాలూ చేసిన వ్యాఖ్యానాలను అరికట్టగానీ, సభకుగానీ తెలపకుండా రికార్డునుంచి తొలగించే అధికారం సభాపతికి వున్నదా అని కూడా నేను తెలుసుకోగోరుతున్నాను.

ఈ సభ పాఠీగా జరగాలంటే ఈ విషయాలన్నీ స్పష్టం కావాలి. కాకపోతే, ఇతర శాసనసభలలో చూస్తున్న దృశ్యాలనే ఇక్కడికూడా చూడవలసి వస్తుందేమోనని నా భయం. అటువంటి దృశ్యాలను నివారించాలని నా కోరిక. ఈ సభలో నేనెన్నడూ ఒక పార్టీ మనిషిగా ప్రవర్తించలేదు. నా పార్టీవాళ్ళు నిరసనగా సభనుంచి నిష్క్రమించినా నేను వెళ్ళలేదు. నిన్న నేను సభనుంచి వెళ్ళిపోయే వాడనే. కాని ఒకసారి వెడితే ఇక తిరిగి రాకూడదని నేను నిశ్చయించుకొన్నాను. ఈ అన్నీ అంశాలమీద స్పష్టమైన రూలింగు ఇవ్వాలని నేను కోరుతున్నాను. సభాపతి ధారాళంగా వ్యవహరిస్తే ఏమి చేయాలని కూడా తెలుసుకోవాలని వుంది నాకు కొన్నాళ్ళ క్రితం ఒక సభ్యురాలి విషయంలో అది తెలుస్కోగలిగాను. తర్వాత ఛాంగ్ అంథోనీ విషయంలోనూ అది సంభవించింది. ఆయన సభాపతి పాలనపనిచేసే వర్గంనుంచి రాజీనామా ఇస్తే అంగీకరించబడింది. ఆయన రాజీనామా ఇవ్వకుండా చేయటానికి ప్రయత్నమైనా జరగలేదు. నిన్న..."

ఆ స్థితిలో సభాపతి ఆచార్య కృపలానీకి అడ్డం వచ్చి ఇటా అన్నారు: సభ్యుడు ఈ అంశాలను ఇక్కడ తనకు రాదలిచినట్లయితే ముందు నాకు వ్రాసి వుండవలసింది. ఆయన చెప్పేది చెప్పి నిచ్చాను. కాని ఇప్పుడాయన నేను చేసిన ప్రతి పనినీ విమర్శిస్తున్నారు. రెండు మూడు సంఘటనలను వివరించి పరిహరించి ఊరుకున్నాను ఆయనవాటిని ఇంకా కొనసాగిస్తున్నారు. ఆయన సభ్యులంటే నేను జవాబులు చెప్పటానికి సిద్ధంకాకపోవటంకుదరదు. ఇలాగా, ముందు నాతో అనవచ్చు. ఇవ్వాళ నామీద ఏదో నేరం మోపినట్లు ఇప్పుడాయన ఇతర అంశాలలోకి వెడుతున్నారు. అట్లా చేయకపోతే నేనాయనను కోరుతున్నాను. నిన్న జరిగినదంతా నేనొకసారి చూస్తాను. ధూర్తంగా వుండాలని నాకు లేదు. నేను ధూర్తంగా వున్నట్లయితే అటా వున్నందుకు చింతిస్తున్నానని తప్పకుండా చెబుతాను. ఈ పరిస్థితులలో ఆయన ఇక ఇంతటితో సరిపెట్టాలి.

ఈ అంశాలన్నీ నేను పరిశీలిస్తాను. ఈ సభలో కూడా (అల్లరి) దృశ్యాలు సంభవిస్తాయని చెబుతూ ఆయన ముగించుతారని నేను భావించలేదు. ఆయన ఎప్పుడు తెలుసుకొంటే అప్పుడే అటువంటి దృశ్యాలు సృష్టించవచ్చు. (రాలాముంది ప్రతిపాదన పక్ష సభ్యులు-ఆయన ఆ మాట అనలేదు - అని కేకలు వేశారు.)

పిమ్మట శ్రీ కృపలానీ ఇటా అన్నారు: అయ్యా నేనట్లా అనలేదు. నేను అన్న మిటంటే, ఇతరసభలలో జరిగే ఇక్కడకూడా సభా వ్యవహారానికి అంతిగాయాలు కలుగుతాయి. నేను అనేది బాగా ఆలోచించి అంటాను. సభాపతిమీద నే నే మీ ఆరోపణలు చేయలేదు. నా అభిప్రాయం నల్లడించే హక్కు నాకున్నది. నా అభిప్రాయానికి ఏ సభ్యుడుగానీ, సభాపతిగానీ అపార్థం కల్పించటాన్ని నేను ఒప్పుకోను. ఒక పేళ్ళ మేము ఉద్రేకపడి, తీవ్రంగా మాట్లాడినా సభాపతి స్థితి తంగావుండి, న్యాయదృష్టితో వ్యవహరించాలి గానిఆయనకూడా ఉద్రేకపడకూడని అంటున్నందుకుకుదరదు.

వాల్తేరులో వాగన్‌ల కూర్పు

లోక్ సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: వాల్తేరులో ఒకానొకరికి వాగన్‌లనుకూర్చడం కోసం ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చెయ్యడం విషయమై న్యాయశాఖతో రాష్ట్రశాఖవారు చర్చిస్తున్నట్లు రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ పానవాజ్ ఖాన్ లోక్ సభలో తెలియజేశారు.

వాల్తేరులో ఆ పార్టీ 10800 వాగన్‌లను కూర్చడానికి ఒప్పుకుని, కొన్ని వాగన్‌లనుమాత్రం పూర్తి తర్వాతి కార్మికులతో తిరగాబల్లి దుకాణం మూసేసారు. అప్పటినుంచి పని ఏమీ జరగడంలేదు అనికూడా శ్రీ పానవాజ్ తెలియజేశారు.

ఆకివీడు అభివృద్ధికేంద్రం కార్యక్రమాలు

ఆకివీడు, సెప్టెంబరు 20: ఈ గ్రామంలోని అభివృద్ధికేంద్రం ఉద్యోగుల పరామర్శలో 17 వ తేదీన కేంద్రం అధికారి శ్రీ కె. సింహాచలం అధ్యక్షతన జరిగింది.

పరామర్శలో, అభివృద్ధికేంద్రం అధ్యాయన ఇంతవరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు. పెదకాపవరం సాంఘికవిద్యా కార్యక్రమాల అమలుకు ఆ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. కనకేశ్వరరావు రు 900/- విరాళం ప్రకటించారు. నూతనంగా యేర్పాటయిన పశువుల ప్రధాన చికిత్సాలయానికి శ్రీ కె. సింహాచలం ప్రారంభోత్సవం జరిపారు. పశువైద్య శాఖాధికారి యం. వి. శంకరయ్య జబ్బుగా ఉన్న పశువులకు మందులు ఇంజక్షనులు ఇచ్చారు. సాయంత్రం గంగవటల రాయుడు పేటలో అభివృద్ధి కేంద్రం అధ్యాయన ఏర్పాటయిన ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ కె. కనకేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ యస్. సర్వేశ్వరరావు విద్యాపరిస్థితిని వివరించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడవలసిందని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాత్రి వయోజనపాఠశాలను సెలవొల్పారు.

అభివృద్ధికేంద్రం ఉద్యోగులు 17, 18 తేదీలలో పెదకాపవరం, తిరికిర గ్రామాలలో పొదుపు ఉద్యమాన్ని గూర్చి ప్రచారం చేశారు.

కొత్తగూడెంలో సెలకొల్పిన ప్రాథమిక పాఠశాలలకు 18 వ తేదీన శ్రీ సింహాచలం ప్రారంభోత్సవం జరిపారు. సంఘకు శ్రీ కనకేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ యస్. సర్వేశ్వరరావు ప్రసంగించారు.

బుడవేటి వరదబీభత్సం

విజ్ఞప్తి పోటీపాటుదల పథకం

విజయవాడ, సెప్టెంబరు 20: ఈ సంవత్సరం బుడవేటికి వచ్చిన వరదల విజయలక్ష్మి లిఖిత పోటీపాటుదల పథకంద్వారా తాము పూడ్చివేసుకుంటున్న సుమారు 80 ఎకరాలభూమి పరిపేటతో కొన్నిరోజులపాటు నీటిలో మునిగివున్నదనీ, దీనితో పైరు అంతా పాడైపోయిందనీ శ్రీయుతులు కొల్లి పరమయ్య, కొల్లి వెంకటరత్నం, యలమంచిలి పున్నయ్య, కోనేరు వెంకటరామారావు ప్రభృతులు పత్రికాలేఖరులకు వినతిపత్రం వ్రాసి మనవి చేసుకున్నారు.

"పై 80 ఎకరాల భూమిని తామంతా ఒక సంఘంగా ఏర్పడి పూడ్చివేసుకుంటున్నామనీ, తాడంపల్లిగూడెం బుడవేటి వరదబాధితుడే హెచ్చుగా ఉన్నందున, ఈభూమిలో 12 రోజులపాటు మూడు ఆడుకులనీరు నిల్వ ఉన్నదనీ వీరు తెల్పారు. ఈ పరిస్థితులను తొలగించి, ప్రభుత్వంచేత తగుసహాయం చేయించాలని, ఈ ఏటిశాసు రద్దు చేయించాలనీ పత్రికాలేఖరులను అర్థించారు.

ఏమైనా అవదలుచుకుంటే నేను జవాబులు చెప్పటానికి సిద్ధంకాకపోవటంకుదరదు. ముందు నాతో అనవచ్చు. ఇవ్వాళ నామీద ఏదో నేరం మోపినట్లు ఇప్పుడాయన ఇతర అంశాలలోకి వెడుతున్నారు. అట్లా చేయకపోతే నేనాయనను కోరుతున్నాను. నిన్న జరిగినదంతా నేనొకసారి చూస్తాను. ధూర్తంగా వుండాలని నాకు లేదు. నేను ధూర్తంగా వున్నట్లయితే అటా వున్నందుకు చింతిస్తున్నానని తప్పకుండా చెబుతాను. ఈ పరిస్థితులలో ఆయన ఇక ఇంతటితో సరిపెట్టాలి.

ఈ అంశాలన్నీ నేను పరిశీలిస్తాను. ఈ సభలో కూడా (అల్లరి) దృశ్యాలు సంభవిస్తాయని చెబుతూ ఆయన ముగించుతారని నేను భావించలేదు. ఆయన ఎప్పుడు తెలుసుకొంటే అప్పుడే అటువంటి దృశ్యాలు సృష్టించవచ్చు. (రాలాముంది ప్రతిపాదన పక్ష సభ్యులు-ఆయన ఆ మాట అనలేదు - అని కేకలు వేశారు.)

పిమ్మట శ్రీ కృపలానీ ఇటా అన్నారు: అయ్యా నేనట్లా అనలేదు. నేను అన్న మిటంటే, ఇతరసభలలో జరిగే ఇక్కడకూడా సభా వ్యవహారానికి అంతిగాయాలు కలుగుతాయి. నేను అనేది బాగా ఆలోచించి అంటాను. సభాపతిమీద నే నే మీ ఆరోపణలు చేయలేదు. నా అభిప్రాయం నల్లడించే హక్కు నాకున్నది. నా అభిప్రాయానికి ఏ సభ్యుడుగానీ, సభాపతిగానీ అపార్థం కల్పించటాన్ని నేను ఒప్పుకోను. ఒక పేళ్ళ మేము ఉద్రేకపడి, తీవ్రంగా మాట్లాడినా సభాపతి స్థితి తంగావుండి, న్యాయదృష్టితో వ్యవహరించాలి గానిఆయనకూడా ఉద్రేకపడకూడని అంటున్నందుకుకుదరదు.

సంస్కృత విద్యాభివృద్ధి

ఉస్మానియా విశ్వవిద్యాలయం కృషి

హైదరాబాదు, సెప్టెంబరు 22: సంస్కృతవిద్యాభివృద్ధికి, ముఖ్యంగా కాళిదాసు సాహిత్యం ప్రచారానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత భాషావిద్యార్థుల సంఘం ఒకపథకాన్ని తయారుచేసింది. ఈ పథకం ప్రకారం, ఈయేడు అక్టోబరులో జరిగే కాళిదాస ఉత్సవాల సందర్భంలో ప్రముఖుల ప్రసంగాలన్నింటినీ ఒక గ్రంథంగా సంపుటీకరిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాయన జరిగే బి. ఎ. (సంస్కృతం), యం. ఎ. (సంస్కృతం), బి. ఎ. (ప్రాచ్యభాషల) పరీక్షలలో ప్రతియేడూ ప్రథములుగా ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు బంగారు పతకాలనుఇస్తారు.

ఉపన్యాసాలను గ్రంథంగా సంపుటీకరించేందుకు రు 8 వేలు అవుతుందని అందజా. ఆ సంపుటాల అమ్మకంవల్ల వచ్చేడబ్బును విద్యార్థులకు బంగారు పతకాలను ఇవ్వడానికి వినియోగిస్తారు. విరివిగా విరాళాలుఇచ్చి ఈ కృషిని జయప్రదం చేయవలసినదిగా ప్రజలకు విద్యార్థుల సంఘం విజ్ఞప్తిచేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత భాషావిభాగం ప్రధానాధ్యాపకుడు డాక్టరు ఆర్యేంద్ర